జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 09 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 335 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:24 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## మే 3న నీట్ పరీక్ష

దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో 2026–27 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు నేషనల్

మిగతా1 2లో..

## సర్పంచ్‌లకు కొత్త అధికారాలు!

**అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యత**

**సర్పంచ్ ఛైర్మన్‌గా ప్రత్యేక కమిటీ ఏర్పాటు**

తెలంగాణలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అధికారాలు అప్పగించింది. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా సర్పంచ్‌లే చూసుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం

మిగతా 2లో..

# జిల్లాలను తొలగించేది లేదు

- జిల్లాల రద్దు ప్రచారం ఎవరూ నమ్మొద్దు
- కొత్త జిల్లాలను ఏర్పాటు చేసేది లేదు
- ప్రజలతో చర్చించాకే పునర్వ్యవస్థీకరణ
- బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలూ ఒక్కటే
- బీఆర్ఎస్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు
- ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ డ్రామాలు
- వేల కోట్లు సంపాదించిన కేసీఆర్
- కాళేశ్వరంపై కేంద్రం మౌనమెందుకు?
- దీనిపై సీబీఐ విచారణకు ఆదేశించాలి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ములుగు జిల్లాలో భారీ బహిరంగ సభ



**2004-14 మధ్య 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఎవరికైనా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు వచ్చిందా అని ప్రశ్నించారు. అయితే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవితకు మాత్రం ఫామ్‌హౌస్‌లు ఇచ్చాయని విమర్శించారు. కేసీఆర్‌కు పేదల పట్ల ఎలాంటి పట్టింపు లేదు అని పునరుద్ఘాటించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్నీ బీఆర్ఎస్‌కు అని వారు అంటే ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్నీ కాంగ్రెస్‌కు అని ఆనాడు చెప్పానని సీఎం పేర్కొన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు గంపగుత్తగా ఓట్లు వేశారని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన ఇళ్లన్నీ నిర్మించుకొమ్మని అన్నారు. ఏప్రిల్ తర్వాత ఇందిరమ్మ ఇల్లు రెండోవిడత ఇస్తామని వెల్లడించారు.**

2004–14 మధ్య 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఎవరికైనా డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు వచ్చిందా అని ప్రశ్నించారు. అయితే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవితకు మాత్రం ఫామ్‌హౌస్‌లు ఇచ్చాయని విమర్శించారు. కేసీఆర్‌కు పేదల పట్ల ఎలాంటి పట్టింపు లేదు అని పునరుద్ఘాటించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్నీ బీఆర్ఎస్‌కు అని వారు అంటే ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్నీ కాంగ్రెస్‌కు అని ఆనాడు చెప్పానని సీఎం పేర్కొన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు గంపగుత్తగా ఓట్లు వేశారని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన ఇళ్లన్నీ నిర్మించుకొమ్మని అన్నారు. ఏప్రిల్ తర్వాత ఇందిరమ్మ ఇల్లు రెండోవిడత ఇస్తామని వెల్లడించారు.గత బీఆర్ఎస్ పాలనలో ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రజలను బ్లాక్‌మెయిల్ చేశారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ అంటే 'బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితి' అని అభివర్ణించిన ఆయన, ఫోన్ ట్యాపింగ్‌తో వందల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో ఉన్న రూ.1,500 కోట్లు అక్రమ మార్గాల్లో సంపాదించినవేనని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ములుగు జిల్లాలో జరిగిన బహిరంగ సభలో మిగతా 2లో..



# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ప్రమాదం సీఎం కుట్రే

ఓటుకు నోటు' కేసు సాక్ష్యాలు నాశనం చేశారు

రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

బూతులతో రేవంత్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడు

చరిత్రలో రేవంత్ అంత చెత్త సీఎం ఎవరూ లేరు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలో (ఎఫ్ఎస్ఎల్) శనివారం జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. 'ఓటుకు నోటు' కేసుకు సంబంధించిన కీలక సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్ర పన్నారని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ ప్రాయోజిత ఘటనే అని ఆయన ఆరోపించారు. మిగతా 2లో..

# ద్వంద్వ ప్రమాణాలకు తావు లేదు

- ఉగ్రవాదంపై పోరులో రాజీ పడేది లేదు
- భారత్-మలేసియా అనుబంధం ప్రత్యేకం
- స్పష్టంచేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ

ఉగ్రవాదంపై పోరు విషయంలో భారత్ సందేశం చాలా స్పష్టమైందని, ద్వంద్వ ప్రమాణాలకు తావు ఇచ్చేది లేదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టం చేశారు. ఎలాంటి రాజీ లేకుండా ఉగ్రవాదంపై పోరాడుతామని ఆయన తేల్చి చెప్పారు. ఇందుకోసం భారత్, మలేషియాలు నిఘా వర్గాల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయని మోదీ వెల్లడించారు. ఇరుదేశాల పరిధిలోని సముద్ర మార్గాల భద్రతకూ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రెండు రోజుల మలేషియా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ, ఆదివారం ఉదయం పుత్రజయ నగరం వేదికగా ఆ దేశ ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చించి పలు ఒ మిగతా 2లో..

## ఏప్రిల్‌లో కవిత కొత్త పార్టీ ప్రకటన!

### కేంద్ర ఎన్నికల సంఘానికి దరఖాస్తు

తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త అధ్యాయానికి తెరలేవనుంది. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి సంస్థ త్వరలోనే రాజకీయ పార్టీగా రూపాంతరం చెందనుంది. కొత్త పార్టీ ఏర్పాటు కోసం గత నెలలోనే కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) దరఖాస్తు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అన్ని ప్రక్రియలు మిగతా 12లో..

# కాంగ్రెస్ హామీలు ఇచ్చి మోసం చేసింది

- రేవంత్ తెలంగాణ పాలిట భస్మాసుర హస్తం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు
- బీజేపీని గెలిపించుకుంటే భారీగా నిధులు



తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం పీక్స్ కు చేరింది. నేతలు ఒకరిపై మరోకరు పదునైన వాగ్బాణాలు వేసుకుంటున్నారు. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ ఆరోపణలు చేసుకుంటున్నారు.ఈ క్రమంలో కాంగ్రెస్ బీఆర్ఎస్, బీజేపీలది ఫెవికాల్ బంధమంటూ ఆరోపిస్తుంటే.. బీజేపీ , కాంగ్రెస్ లది చీకటి ఒప్పందం అంటూ బీఆర్ఎస్ కౌంటర్ లు ఇస్తుంది. ఈ క్రమంలో తెలంగాణలో రాజకీయాలు మరింత హీటెక్కాయి. తాజాగా.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొప్పదండిలో పర్యటించారు. మాజీ సీఎం కేసీఆర్, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిలపై సంచల వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో అనేక హామీలను ఇచ్చి మోసం చేసిందన్నారు.సీఎం రేవంత్ తెలంగాణ పాలిటి భస్మాసుర హస్తంగా మారారన్నారు. ఢిల్లీకిపోయి తనను చెప్పుల దొంగగా చూస్తున్నారని అన్నాడని ఇలాంటివారికి నిధువు ఎవరిస్తారని మండిపడ్డారు. బీజేపీని గెలిపించుకుంటే భారీగా నిధులు వచ్చేలా మిగతా 12లో..

## తెలంగాణలో 'రహ వీర్' పథకం!

తెలంగాణలో రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకునే వారికి నగదు బహుమతి అందించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి రూ. 25,000 నగదు పురస్కారం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రహ వీర్' పథకాన్ని రాష్ట్రంలో సమర్థంగా

మిగతా 12లో..

## హడాలేత్తిస్తున్న పెద్దపులి

తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో ఓ పెద్దపులి సృష్టిస్తున్న భయాందోళనలు కొనసాగుతున్నాయి. వరుసగా పశువులపై దాడి చేస్తూ వాటిని చంపుతుండటంతో స్థానిక గ్రామాల్లో తీవ్ర కలకలం రేగింది. ఈ పులిని పట్టుకునేందుకు అటవీ శాఖ అధికారులు తమ ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు. తాజాగా కొహెడ మండలం

మిగతా 12లో..

# నేటితోప్రచార పర్వానికి తెర

- ఈనెల 11న మున్సిపల్ ఎన్నికలు
- 13న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు
- క్లైమాక్స్‌కు చేరిన మున్సిపల్ ఎన్నికలు




తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం క్లైమాక్స్‌కు చేరుకుంది. సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ఎన్నికల ప్రచార హోరు ముగియనుంది. రెండు వారాలుగా ప్రధాన పార్టీల ప్రచారపర్వం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. సాయంత్రంతో ప్రచారానికి తెరపడుతుండటంతో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆఖరి ప్రయత్నాల్లో మునిగిపోయారు. ప్రచారానికి కొన్ని గంటల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో అన్ని పార్టీల అగ్రనేతలు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. 5 నుంచి 6 మున్సిపాలిటీలను చుట్టేస్తూ సుడిగాలి ప్రచారంతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి బహిరంగసభల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు. ఇటు మంత్రులు, మిగతా 12లో..

# సంపాదకీయం

## బురదజల్లడం సరికాదు

గతంలో వికీ లీక్స్ కూడా ఓ ఊపు ఊపింది. విదేశాల్లో ఉన్న ఊరూపేరు లేని కొందరు పనిగట్టుకుని ప్రపంచ దేశాల్లో ఉన్నవారిపై ఊకదంపుడు, ఊహాగాన కథనాలు రాస్తుంటారు. అవన్నీ పట్టుకుని మనదేశంలో నోరు పెద్దదిచేసి అరవడం కొందరు అలవాటు చేసుకున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్ పైనా దుమారం రేపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని పేరు పదేపదే ప్రస్తావన కు వచ్చిందని చెబుతున్న వారు అందులో ఏముందో తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. ఇదంతే ఒక ఎత్తయితే దీని కారణంగానే మోదీ అమెరికాతో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్నారన్న ప్రచారం చేపట్టారు. దీంట్లో రాహుల్, లెఫ్ట్ పార్టీలు ముందున్నాయి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్ లో రాహుల్ పేరు కూడా ఉంది. దానిని ఆయనగాని, ఆయనకు వంతపాడుతున్న వారు గానీ మాట్లాడడం లేదు. అందులో రాహుల్‌ను ఓ అసమర్థ నేతగా వర్ణించారు. అతను రాజకీయాలకు పనికి రాడని, అతని వల్ల ఒరిగేదేమీ లేదని తేల్చారు. దీనిని మరుగున పర్చి మాట్లాడుతున్నారు. కనీసం రాహుల్ కూడా దీనిని తెలుసుకుని మాట్లాడితే బాగుండేది. అలాగే రాహుల్ భారత రాజకీయాల గురించి ఎప్‌స్టీన్ ఎవడు కామెంట్ చేయడానికి అన్న ప్రశ్న వేసుకోవాలి. అలాగే మిగతా వారి గురించి కూడా అతను వ్యాఖ్యానించడానికి అతని తాహతు ఏంటన్నది కూడా ముఖ్యం. ఇక ట్రేడ్ డీల్ గురించి మాట్లాడుకుంటే ట్రంప్ ఏనాడూ భారత్‌కు అనుకూలంగా వ్యవహరించ లేదు. 50శాతం సుంకాలు బాది చెవి మెలిపెట్టాడు. మాట్లాడడానికి కూడా భారత్ ప్రధానితో ఇష్టపడలేదు. అనూహ్యంగా ఆయన మారడానికి, ట్రేడ్ డీల్ కుదుర్చుకోవాలని అనుకోవడానికి కారణాలు ఉన్నాయి. ఒకటి అమెరికాలో భారత్‌కు మద్దతుగా అక్కడి నేతలు ట్రంప్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. భారత్‌తో వాణిజ్యం తెంపుకుంటే మనం మటాష్ అవుతామని అంటున్నారు. అలాగే యూరోపియన్ యూనియన్‌తో భారత్ ట్రేడ్ డీల్ కుదుర్చుకోవడంతో ట్రంప్‌కు దిక్కుతోచకుండా పోయింది. అలాంటి ట్రంప్ టారిఫ్‌లను 18శాతానికి తగ్గించి భారత్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. ఇక్కడ మోడీ ఎక్కడ ట్రంప్‌కు లొంగిపోయాడో, ఎక్కడ భారత్‌ను తాకట్టు పెట్టారో కాంగ్రెస్, కమ్యూనిస్టులు చెప్పాలి. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా డీల్ కుదుర్చు కునేదే. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారికి దేశాం గురించి, ప్రపంచం గురించి తెలియదనుకోవాలి. రాహుల్ లాంటి విపక్ష నేత ఉన్నందుకు సిగ్గుపడాలి. ఎందుకంటే పార్లమెంట్‌లో గట్టిగా వాణి వినిపించలేకపోవడం, అల్లరి చేసి బయటకు రావడం మాత్రమే తెలిసిన అసమర్థుడు రాహుల్. ఇలాంటి వారి వల్లనే దేశ ప్రతిష్టకు మచ్చగా మారుతోంది. బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ఎంతవరకైనా వెళ్తుందని ట్రేడ్ డీల్ గురించి పదేపదే చెబుతున్న వారు సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అనేకరకాలుగా అందిరి పేర్లు ఉన్నాయి. వాటికి ఆధారాలు లేవు. ఓ వికృత వ్యక్తి, వ్యవభిచారి తనకు తానుగా రాసుకున్న కథలను చూపించి అంతా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ముఖ్యంగా భారత విపక్షాలు ఈ విషయంలో ముందున్నారు. ఏ సందు దొరికినా మోడీని ఆడిపోసుకోవడమే పనిగా పెట్టుకున్నారు. నిజానికి పార్లమెంటులో ప్రజల సమస్యలను ప్రస్తావించి పోరాడాలన్న పట్టుదల లేని వారంతా ఎంపిలుగా ఉన్నారు. ప్రజల డబ్బును దోచేస్తున్నారు. పన్నుల రూపంలో కట్టిన డబ్బులను దుబారా చేస్తున్నారు. ఇవన్నీ మాట్లాడడానికి సమయం ఉండదు. ఇకపోతే ఎప్‌స్టీన్ లైంగిక నేరస్తుడిగా అంగీకరించి 18 నెలలపాటు జైలు శిక్షకు గురై, ప్రైవేట్ జెట్స్, ఐలాండ్స్ కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిన జెఫ్రీ ఎప్‌స్టీన్ ప్రపంచ నేతలతో, కార్పొరేట్లతో సంబంధాలు నెరిపే బ్రోకర్. 2019లో రెండోసారి జైలుకు వెళ్లిన తరువాత ఆత్మహత్య చేసుకున్నాడని అమెరికా ప్రకటించింది. అయితే తమ సంబంధాలు బయటకు వస్తాయని ప్రముఖులే హత్య చేయించారన్నది అక్కడి మీడియా కథనం. జెఫ్రీ ఎప్‌స్టీన్ తనకుతాను రాసుకున్న వారి పేర్లలో మోడీ, రాహుల్, కేంద్ర మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి, ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ పేర్లు ఉన్నాయని సమాచారం. మరి వీరందిరికి సంబంధించి అందులో ఏముందో ఎవరికీ తెలియదు. ఆ సందర్భంగా జరిపిన ఇ మెయిల్స్‌లో పదేపదే ప్రధాని పేరు ప్రస్తావనకు రావడం తదితర అంశాలపై ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత కేంద్రానిదే అంటూ చిలకపలుకులు పలుకుతున్న వారికి రాజకీయ నిబద్ధత లేదనుకోవాలి. 2014 జూన్ నుంచి 2017 మే మధ్య ఎప్‌స్టీన్‌తో అనేకసార్లు మెయిల్స్, చాట్స్ చేయడంతోపాటు మూడుసార్లు స్వయంగా కలిశారు. టెక్నాలజీ అభివృద్ధి కోసం, ఆ రంగంలో ప్రముఖులతో సంబంధాల కోసమే సంప్రదించానని, అతను నేరస్తుడని తెలీదని పురి చెబుతున్నారు. అప్పటికే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన క్రిమినల్ గురించి ఐఎఫ్‌ఎస్ మాజీ అధికారికి తెలియదనడం బుకాయింపున అంటున్నారు. అయితే అందులో బిల్‌గేట్స్, ట్రంప్, క్లింటన్, హిల్లరీ క్లింటన్ ఇలా ఎందరో ప ఏర్లు ఉ న్నాయి. అప్పట్లో ఏదో సందర్భంలో అతనిని కలిసే ఉంటారు. అంతమాత్రాన అతనో సచ్చీలుడిగా, అతనికి పెద్ద హోదా ఆపాదించి మనలను మనం చిన్న చేసుకోవడం దారుణం. 2017 జులైలో ప్రధాని మోడీ ఇజ్రాయిల్‌లో పర్యటించడం మినహా మిగతాదంతా అబద్ధమని, ఆ నేరస్తుడి కల్పనలని పేర్కొంటూ కేంద్రం ఖండించింది. జెఫ్రీ ఎప్‌స్టీన్ ఇ మెయిల్స్‌కు సంబంధించిన అంతర్జాతీయ కథనాలపై స్పందించడం సరికాదు. ఎవరికి వారు ఏదో ఊహించుకుని ఎప్‌స్టిన్‌ను ఆకాశానికి ఎత్తడం, అతనో దేవదూతగా భావించడం దుర్మార్గం. ఒక లైంగిక వ్యభిచారి అయిన ఎప్‌స్టిన్ గురించి తెలుసుకుంటే మంచిది. ట్రంప్, బిల్ క్లింటన్ మొదలు ప్రపంచవ్యాప్తంగా అనేకమంది ప్రముఖుల చీకటి కోణాలను వెలుగులోకి వచ్చాయని అనుకోవడం కూడా అంతే పొరపాటు. ఇలాంటి కథనాలను వండివార్చే లెఫ్ట్ నేతలు దేశం గురించి ఆలోచిస్తే మంచిది. ముందుగా రాహుల్ పేరు ఎందుకు ప్రస్తావనకు వచ్చిందో నిలదీస్తే మంచిది. మోడీని నిందించాలనుకుంటే పార్లమెంటులో నిలదీయండి. అతని నిర్ణయాలను తిప్పికొట్టండి. పార్లమెంటులో మాట్లాడడం చేతకాని నేతలంతా జెఫ్రీ ఎప్‌స్టిన్ అనే ఓ వ్యభిచారి కథనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, అదికూడా అతను ఈ భూమ్మీద లేడు కనక వివరాలు ఇవ్వలేడు కనుక బురదజల్లడం సరికాదు.

# జిల్లాలను తొలగించేది లేదు

మొదటిపేజీ తరువాయి..

ఆయన ప్రసంగించారు. పదేళ్ల పాలనలో అధికారాన్ని దుర్వినియోగం చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అక్రమ సంపదను కూడబెట్టారని రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. వ్యాపారవేత్తల ఫోన్లు ట్యాప్ చేసి, వారి ఆస్తులను బలవంతంగా బదిలీ చేయించుకున్నారని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, సినీ తారలనే కాకుండా చివరికి భార్యాభర్తల మధ్య సంభాషణలను కూడా విన్నారని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాళేశ్వరం, ఫార్ములా-ఈ రేస్ కుంభకోణాలపై సీబీఐ విచారణకు ఆదేశించకపోవడంపై కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి 'కిషన్ రావు'గా మారి కేసీఆర్‌కు దత్తపుత్రుడిగా మారారని ఎద్దేవా చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై సీబీఐ, ఈడీ కేసులు పెట్టిన కేంద్రం, కాళేశ్వరం స్కామ్‌పై విచారణకు ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను కిషన్ రెడ్డి కాపాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలు ఒకే నాణేనికి రెండు ముఖాలని, కాంగ్రెస్‌ను ఓడించేందుకు రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని అన్నారు.



కేసీఆర్ కుటుంబం టీవీ ఛానెళ్లు, వార్తాపత్రికలతో వేల కోట్ల వ్యాపారాలు సంపాదించింది కానీ, పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టివ్వలేదని రేవంత్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోందని, రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు కట్టిస్తున్నామని తెలిపారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని, భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారనేది అవాస్తవమని స్పష్టం చేశారు. అసెంబ్లీలో చర్చించకుండా, ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా ఏ జిల్లాను రద్దు చేసేది లేదని హామీ ఇచ్చారు. దక్షిణ కుంభమేళాగా సమ్మక్క-సారలమ్మ జాతరను జరుపుకున్నామని సీఎం పేర్కొన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న దేవాలయాలను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీఇచ్చారు. అటవీ ప్రాంతంలో రిసార్ట్‌లను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా మారి కేసీఆర్, కేటీఆర్ అరెస్టును ఆపుతున్నారని సీఎం పేర్కొన్నారు. కేసీఆర్‌ను అరెస్టు చేయడానికి నేను ముఖ్యమంత్రినా అని కిషన్‌రెడ్డి చెప్తున్నారని తెలిపారు. సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని సీబీఐ, ఈడీ కేసులతో అవమానిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈడీ, సీబీఐ కేసులతో రాహుల్‌గాంధీని వేధిస్తున్నారని తెలిపారు. కాళేశ్వరంలో అవినీతి చేసిన కేసీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడంలేదని కేంద్రాన్ని నిలదీశారు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌ను కాపాడుతున్నది మీరు కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును అరెస్టు చేసే వరకు కిషన్‌రెడ్డి పేరు కిషన్‌రావే అని అన్నారు. కేసీఆర్‌కు దొంగ పుత్రుడు కేటీఆర్ దత్త పుత్రుడు కిషన్‌రెడ్డి అని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌తో బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అంటే బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితిఅని విమర్శల వర్షం కురిపించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే ప్రజలు జాగ్రత్తగా ఉ ండాలని హితవు పలికారు. బీజేపీ సాయానికి 8 ఎంపీ సీట్లను బీఆర్ఎస్ ఇచ్చిందిని చెప్పారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు బీఆర్ఎస్ సహాయపడుతోందన్నారు.కేసీఆర్, మోదీని చూసి ఓటు వేయాలని బీఆర్ఎస్, బీజేపీ చెప్తున్నాయని సీఎం అన్నారు. మోదీ ఫొటో చూసి ఓటు వేయాలంటున్నారు గల్లీలో సమస్యలను మోదీ వచ్చి తీరుస్తారా అని ప్రశ్నించారు. పిల్లగాడిని చూసి పిల్లనిస్తారా, పెళ్లి పెద్దను చూసి పిల్లనిస్తారా? అంటూ విమర్శించారు. మనవారిని గెలిపిస్తే ఇక్కడే ఉంటూ మన పనులు చేస్తారని హామీ ఇచ్చారు. తన దగ్గరకు వచ్చి సంతకాలు పెట్టించుకునే చనువు మీ నాయకుడికి ఉ ంది అని పేర్కొన్నారు. ఏనాడైనా మోదీ భూపాలపల్లి వచ్చారా? అని అడిగారు. కేసీఆర్, మోదీని చూసి ఓటు వేస్తే మోసపోతారని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రెండేళ్లలో మున్సిపాల్టీలకు రూ.17,442 కోట్లు ఇచ్చామని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ మున్సిపాల్టీలకే రూ. 6,016 కోట్లు కేటాయించామని వెల్లడించారు. కౌన్సిలర్ ఎవరో ఉంటే ఎమ్మెల్యేను అడగలేదన్నారు. ఎమ్మెల్యే సహకారం లేకపోతే తాను కూడా నిధులు ఇచ్చే పరిస్థితి ఉండదని తెలిపారు. ఇంటిల్లిపాదికి కేసీఆర్ పదవులు ఇచ్చారని విమర్శించారు. మున్సిపల్ మంత్రిగా కేటీఆర్ భూపాలపల్లికి ఏమైనా చేశారా అని ప్రశ్నించారు.

# మే 3న నీట్ పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

టెస్టింగ్ ఏజెన్సీ ఆదివారం ప్రకటన వెలువరించింది. ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా ఫిబ్రవరి 8 నుంచే ప్రారంభమైనాయి. తెలుగు, ఇంగ్లిష్, హిందీతో పాటు మొత్తం 13 భాషల్లో మే 3వ తేదీన దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించనుంది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, బయోటెక్నాలజీతో సైన్స్‌లో గ్రూప్‌లో ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత పొందిన వారు నీట్ యూజీ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే విద్యార్థుల వయసు 17 ఏళ్లు ఏనిండి ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో మార్చి



8, 2026వ తేదీ రాత్రి 9 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఈసారి దరఖాస్తు చేసుకునే సమయంలో ఆధార్ ఈ-కేవైసీ తప్పనిసరి చేసింది. అలాగే లైవ్‌ఫొటో క్యాప్చర్ కూడా ఆన్‌లైన్ దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుంది. ఆ తద్వారా సిస్టమ్ మీ లైవ్ ఫొటోని ఆటోమేటిక్‌గా ఆధార్‌తో సరిపోల్చుతుంది. ఒకవేళ లైవ్ ఫొటో ఆధార్‌తో సరిపోలకపోతే.. తగిన ధ్రువీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దీనితోపాటు అభ్యర్థుల ప్రస్తుత లేదా శాశ్వత అడ్రస్ ఆధారంగానే పరీక్ష కేంద్రాలను సైతం కేటాయించనున్నారు. దరఖాస్తు సమయంలో జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.1700 జనరల్ ఈడబ్ల్యూఎస్/ఓబీసీ-ఎన్‌సీఎల్ అభ్యర్థులు రూ.1600, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, థర్డ్ జెండర్ అభ్యర్థులు రూ.1000 చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించవల్సి ఉ ంటుంది. అడ్మిట్ కార్డుల డౌన్‌లోడ్, సిటీ ఇంటిమేషన్ స్లిప్‌లకు సంబంధించిన సమాచారాన్ని తర్వాత వెల్లడించనున్నారు. నీట్ పరీక్ష మే 3న (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒకే షిఫ్ట్‌లో దేశ వ్యాప్తంగా జరగనుంది. ఇతర సందేహాలకు 011-40759000, 011-69227700 ఫోన్ నంబర్లు లేదా అవవ-బన్త్ర2026ఏత్ఖు.ఖఎ.ఊఅ ఈ-మెయిల్ ద్వారా సంప్రదించవచ్చని ఎన్‌టీఏ సూచించింది.

# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ప్రమాదం సీఎం కుట్రే

మొదటిపేజీ తరువాయి..

ఈ ఘటనపై తక్షణమే న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం నాడు హనుమకొండలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'ఓటుకు నోటు' కేసు తుది తీర్పు దశకు చేరుకున్న సమయంలో, సాక్ష్యాలను శాశ్వతంగా నాశనం చేయాలనే దురుద్దేశంతోనే ఈ ప్రమాదాన్ని సృష్టించారని అన్నారు. అత్యంత భద్రత ఉండే ల్యాబ్‌లో, అదీ శీతాకాలంలో మంటలు చెలరేగడం, 24 గంటలూ సిబ్బంది ఉండాల్సిన చోట ఎవరూ లేకపోవడం వంటివి అనేక అనుమానాలకు తావిస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. "ప్రారంభంలో స్వల్ప నష్టమే జరిగిందని అధికారులు చెప్పారు. కానీ ఆ తర్వాత 2015 నుంచి పదేళ్ల విలువైన సాక్ష్యాధారాలు పూర్తిగా కాలిపోయాయని ఎఫ్ఐఆర్‌లో పేర్కొనడం కుట్ర అనే అనుమానాన్ని బలపరుస్తోంది" అని కేటీఆర్ వివరించారు. కేవలం ఒక అంతస్తుకు పరిమితమైన మంటలను ఆర్పేందుకు మూడున్నర గంటలకు పైగా సమయం ఎందుకు పట్టిందని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనలో దాదాపు 50 కంప్యూటర్లు, సర్వర్లు, డిజిటల్ రికార్డులు కాలిపోయాయని ఆరోపించారు. ఈ ప్రమాదంలో వేలాది తీవ్రమైన క్రిమినల్ కేసులకు సంబంధించిన ఆధారాలు కూడా ధ్వంసమయ్యాయని, ఇది ప్రజా భద్రతకు పెను ముప్పు అని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ పెద్దల అండతోనే ముఖ్యమంత్రి ఇదంతా చేస్తున్నారని ఆరోపిస్తూ, దీనిపై కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పోలీసులపై నమ్మకం లేదని, వారు సీఎంకు ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తున్నారని విమర్శించారు. ఘటనపై రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని, అఖిలపక్ష బృందాన్ని ఎఫ్ఎస్ఎల్ ప్రాంగణాన్ని సందర్శించేందుకు అనుమతించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి అంత చెత్త, నీచమైన ముఖ్యమంత్రి చరిత్రలోనే ఎవరూ లేరని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాండూరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, రేవంత్ రెడ్డి పాలనపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. "ఏ ముఖ్యమంత్రి అయినా పర్యటనకు వెళ్తే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడతారు. కానీ, బూతులు మాట్లాడే



ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారు" అని కేటీఆర్ అన్నారు. గత రెండేళ్లుగా కేసీఆర్‌ను తిట్టడం తప్ప రేవంత్ చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. ప్రతిరోజూ వందల కోట్లు ఎలా సంపాదించాలన్న ఆలోచనే రేవంత్ రెడ్డికి ఉందని ఆరోపించారు. తాండూరు నర్సింగ్ కాలేజీని ఎత్తుకుపోయిన దొంగ రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, లేదంటే రాబోయే మూడేళ్ల వరకు ఆ పార్టీ నేతలు ప్రజలకు అందుబాటులో ఉండరని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# సర్పంచ్‌లకు కొత్త అధికారాలు!

మొదటిపేజీ తరువాయి..

తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో రెండేళ్లపాటు గ్రామాల్లో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పూర్తిగా గాడితప్పింది. చాలాచోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సర్పంచ్‌ల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనుంది. ఈ కమిటీకి సర్పంచ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు. అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్ఎం, స్కూల్ సైన్స్ టీచర్, ఒక రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెలా కేంద్రాలకు అందుతున్న బియ్యం, పప్పు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీని తనిఖీ చేస్తుంది. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని కూడా పరిశీలిస్తుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటమే ఈ కమిటీ ప్రధాన విధి.

# ద్వంద్వ ప్రమాణాలకు తావు లేదు



మొదటిపేజీ తరువాయి..

సంతకాలు చేశారు. అనంతరం అన్వర్ ఇబ్రహీం, నరేంద్ర మోదీ కలిసి సంయుక్త మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మోదీ ప్రసంగిస్తూ పైవ్యాఖ్యలు చేశారు.'ఇండో-పసిఫిక్ ప్రాంతం అనేది ఇప్పుడు ప్రపంచ వికాసానికి ఒక ఇంజిన్‌లా మారింది. మేం ఆసియాన్ కూటమి దేశాలు సహా యావత్ ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలను కోరుకుంటున్నాం. మలేసియా లాంటి మిత్రదేశాల సహకారంతో రాబోయే రోజుల్లో ఆసియాన్ (ఆగ్నేయ ఆసియా దేశాల అసోసియేషన్) కూటమితో భారత్ బంధాన్ని బలోపేతం చేసుకుంటుంది. ఆసియాన్ - ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్ (ఏఐటీఐజీఏ)పై సమీక్ష త్వరగా పూర్తి కావాలనే వాదనతో మేం ఏకీభవిస్తున్నాం. ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై నేను, మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఈరోజు అర్థవంతమైన చర్చలు జరిపాం' అని ప్రధాని మోదీ తెలిపారు.'భారత్, మలేసియాల మధ్య ప్రత్యేకమైన అనుబంధం ఉంది. సముద్ర జల మార్గాల పరంగా చూస్తే భారత్, మలేసియాలు ఇరుగుపొరుగు దేశాలు. భారత సంతతి ప్రజలు భారీసంఖ్యలో నివసిస్తున్న దేశాల జాబితాలో రెండో స్థానంలో మలేసియా ఉంది. ఇరుదేశాల నాగరికతలు ఉమ్మడి సాంస్కృతిక వారసత్వం, ప్రజాస్వామిక విలువలతో అనుసంధానం అయ్యాయి. గత కొన్నేళ్ల వ్యవధిలో భారత్, మలేసియాల సంబంధాలు మరింత బలోపేతం అయ్యాయి. ఇందుకోసం నా మిత్రుడు, మలేసియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీంకు ధన్యవాదాలు చెబుతున్నా' అని ప్రధాని మోదీ అన్నారు. ఇంధన, మౌలిక సదుపాయాలు, తయారీ రంగాల్లో ఇరుదేశాల పరస్పర సహకారం బలోపేతమైందని ప్రధాని మోదీ తెలిపారు. డిజిటల్ ఎకానమీ, బయోటెక్, ఐటీ విభాగాల్లో ఇరుదేశాల మధ్య పరస్పర పెట్టుబడుల ప్రవాహం పెరిగిందని చెప్పారు. మలేసియా, భారత్ ప్రజల మధ్య సంబంధాలు సైతం మరింత మెరుగయ్యాయని, ఫలితంగా ఇరుదేశాల్లో పర్యాటక రంగానికి ఊతం లభించిందని పేర్కొన్నారు. ఈ విజయాల స్ఫూర్తితో మలేసియా, భారత్ భాగస్వామ్యాన్ని మునుపెన్నడూ లేనంత వేగంతో బలోపేతం చేయాలని ఇరువురు నేతలు నిర్ణయించినట్లు తెలిపారు.

# ప్రతి మనిషి ఆరోగ్యం, పర్యావరణం మనందరి బాధ్యత

- ప్రజల ఆరోగ్యం, పర్యావరణం మొదటి ప్రాధాన్యం:విజయ్
- సురక్షిత రోడ్లు: 3వ వార్డు మెంబర్ స్వచ్ఛతా చర్యలతో ముందడుగు
- గ్రామ రోడ్ల శుభ్రత కోసం సమీకృత
- గ్రామ సౌందర్యానికి కొత్త ఊపు 3వ వార్డు శుభ్రతా కార్యక్రమం ప్రతిఫల




**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ రోడ్ల పరిశుభ్రతలో లోటం నేపథ్యంలో స్థానికుల జీవన నాణ్యత తీవ్రంగా ప్రభావితమైంది.రహదారులకు ఇరువైపులా,వీధులలో నిలిచిన చెత్త, చెదరాలు,ముళ్ల పొదళ్ళను తొలగించారు.ప్రజలు పలు సమస్యలను ఎదుర్కొంటూ, నిత్య జీవన విధానంలో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇలాంటి పరిస్థితిని గమనించిన 3వ వార్డు మెంబర్ పెట్కులే విజయ్ కృషితో ప్రత్యక్షంగా చర్యలు చేపట్టారు. వార్డు పరిధిలోని వీధులు,రహదారులకు ఇరువైపులా ముళ్ల పొదళ్ళను అనేక ప్రజలకు ఇబ్బంది కరంగా ఉన్నది బ్లెడ్ ట్రాక్టర్ తో తొలగించినట్లు తెలిపారు.శుభ్రత కలిగించడం, కాలువలను సరిచేయడం తదితర శుభ్రత మొదలైన కార్యక్రమాలు ప్రారంభించారు. ప్రతి మనిషి ఆరోగ్యం, పర్యావరణం మనందరి బాధ్యత అని 3వ వార్డు మెంబర్ తెలిపారు.ప్రజలకు సురక్షిత, శుభ్రమైన రోడ్లు అందించటం మా ప్రధాన లక్ష్యం అని ఆకాంక్షించారు. ప్రతి వార్డు కూడా ఇలాంటి శుభ్రతా చర్యలను కొనసాగించాలని కోరారు. వార్డు మెంబర్ నేతృత్వంలో, గ్రామ పంచాయతీ సిబ్బంది, యువకులు, మహిళా సంఘాల సభ్యులు కలిసి అలుముకున్న చెత్తను, నిలిచిన మురికి, చెత్త, చెదరాలను తొలగించారు. కాలువలలో మురికి నిల్వ సమస్యను పరిష్కరించడం కోసం ప్రత్యేక ప్రణాలికనలను చేపడతామన్నారు.రోడ్లు, కాలువలను పరిశీలించి శుభ్రతతో కనిపించలని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు సురక్షితంగా రోడ్లలో తిరుగుతారు అన్నారు.మురికి, చెత్త, చెదరంతో రోడ్లకు ఇరువైపులా భయంగా ఉన్న ముళ్ల పొదళ్ళను తొలగించడంతో గ్రామస్తులు, వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రోడ్లు, వీధులు శుభ్రముగా మారడంతో పిల్లలు సురక్షితంగా ఉంటారని తెలిపారు. శుభ్రతా చర్యలు ప్రతి వార్డులో జరిగితే గ్రామ జీవన విధానం మెరుగవుతుందని, 3వ వార్డు మెంబర్ చర్యలను గౌరవిస్తున్నాం అని వార్డు ఓటర్లు కొనియాడారు. రోడ్ల పరిశుభ్రత వాణిజ్య రంగానికి కూడా మేలుగా మారిందని పేర్కొన్నారు.గ్రామంలో ఈ శుభ్రతా కార్యక్రమం ప్రారంభమైన తర్వాత, ప్రతి వీధి శుభ్రంగా, రోడ్లపై మురికి స్థాయిలు తగ్గాయి.ఇబ్బందులు తొలగాయి. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు సురక్షితంగా రోడ్లలో తిరుగుతారు. స్థానికులు ఈ కార్యక్రమం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజానీకానికి ఉపశమనం ఆరోగ్య సమస్యలు, వ్యాధుల రాకుండా నియంత్రించబడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. వార్డు పరిధిలోని శుభ్రం చేశారు. నిత్యం చెత్త, చెదరాలను తొలగించెందుకు కృషి చేస్తానని వార్డు మెంబర్ విజయ్ వ్యక్తం చేశారు. వార్డు పరిధిలోని మరిన్ని వీధులు, కాలువలు, డ్రైనేజ్‌లను పరిశీలించి పూర్తి శుభ్రతా చేయడానికి పంచాయతీ సిబ్బందికి సహకరిస్తానన్నారు. స్థానికులు కూడా, ప్రతి వార్డులో వాస్తవ సమస్యలను ఎదుర్కోవడానికి, సహకారంగా ఉంటారన్నారు.ప్రతి నెలలో ఒకసారి శుభ్రతా నిర్వహిస్తాం అన్నారు. గ్రామంలోని సమస్యలను సకాలంలో గుర్తించి పరిష్కరిస్తాం, ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, సురక్షిత జీవన విధానం కోసం నిరంతరం కృషి చేస్తామని బరోసాన్ని కల్పించారు. గ్రామంలో రోడ్ల పరిశుభ్రత కోసం 3వ వార్డు మెంబర్ తీసుకున్న సజీవ, ముందడుగు చర్య స్థానికులను గర్వంగా, సంతృప్తిగా మార్చింది. ప్రతి మనిషి ఆరోగ్యం, పర్యావరణం, గ్రామ సౌందర్యం కోసం తీసుకున్న ఈ ప్రయత్నం, ఇతర వార్డుల మెంబర్లకు కూడా ప్రేరణగా నిలిచింది. ఈ రకమైన శుభ్రతా కార్యక్రమాలు, ప్రజల ఆరోగ్యం, వాణిజ్యం, విద్య, పిల్లల ఆటల ప్రాంతాల సురక్షిత వాడకంలో ప్రత్యక్షంగా ప్రభావంగా చూపుతున్నాయి.

# అంబేద్కర్ ఆశయ సాధనకు సమతా సైనిక్ దళ్ పిలుపు

- ప్రజ్ఞ -- శీల్ -- కరుణ
- విజ్ఞానించు! ఉద్యమించు!! వ్యవస్థీకరించు!!!




**కొమురం భీం జిల్లా ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్ట్ ఫిబ్రవరి 8 :** బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన, భారత రాజ్యాంగ పరిరక్షణ, సమానత్వం లక్ష్యంగా సమతా సైనిక్ దళ్ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు విస్తరించేందుకు పిలుపునిచ్చింది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఆదివారం నిర్వహించిన సమతా సైనిక్ దళ్ వారాంతపు పరేడ్‌లో నాయకులు ఈ సందేశాన్ని గట్టిగా వినిపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బంతే భరద్వాజ్ మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ, జాతీయ ప్రయోజనం, సామాజిక విప్లవం, సమానత్వం కోసం సమతా సైనిక్ దళ్‌లోని ప్రతి సైనికుడు అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో సమతా సైనిక్ దళ్ శాఖలు ఏర్పడి, ప్రతి ఇంట్లో ఒక సైనికుడు ఉండే విధంగా ఉద్యమం బలపడాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ వారాంతపు పరేడ్‌లో పాల్గొన్న సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మార్షల్ దుర్గం సందీప్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు బాబాసాహెబ్ ఆశయాల సాధనతోనే ముడిపడి ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందని, అందుకోసం సమతా సైనిక్ దళ్‌లో చేరి క్రమశిక్షణతో ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆదివారం ఉదయం 7 గంటలకు జేత్వాన్ బుద్ధ విహార్‌లో వారాంతపు పరేడ్ నిర్వహించబడుతుందని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ కొమురం భీం జిల్లా ఆర్గనైజర్ ఉప్రె రోషన్, మార్షల్స్ సుశీల్ డోంగ్రే, లక్ష్మీ, రాజేశ్వరి, స్వాగత్, సాజన్ ఉప్రె తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పరేడ్ సందర్భంగా రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వంపై అవగాహన కల్పించే సందేశాలు ప్రసారం అయ్యాయి. సమాజంలో చైతన్యం పెంపొందించి, అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సమతా సైనిక్ దళ్ ముందుకు సాగుతోందని నాయకులు స్పష్టం చేశారు.



# ప్రతి పౌరుడి ఆరోగ్యం, గ్రామ ప్రతిష్టకు పారిశుద్ధ్యం కీలకం

- సర్పంచ్ బాపూజీ - గ్రామంలో శుభ్రతా విప్లవం
- రోడ్లకు ఇరువైపులా నిలిచిన చెత్త, తొలగించి రోడ్లను సురక్షితంగా
- సర్పంచ్ చర్యలు భవిష్యత్తులో సరండి గ్రామాన్ని నమూనా గ్రామంగా నిలిపే దిశగా



**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ గ్రామంలో రోడ్లు ఇరువైపులా మురికి, చెత్త, చెదరంతో నిండిపోతోంది. నిలిచిన చెత్తాచెదారంతో రోడ్లను ఉపయోగించడం కష్టంగా మారించడంతో గ్రామవాసులు ఆరోగ్య సమస్యలు, జీవిత సౌకర్య సమస్యలను ఎదుర్కొన్నారు. వర్షాకాలంలో చెత్తతో బ్లాక్ అయిన కాలువలు, రోడ్లు ప్రజల ప్రయాణాన్ని, విద్యార్థుల స్కూల్ చేరికను, వృద్ధులు, మహిళల రోజువారీ అవసరాలను ప్రభావితం చేశాయి. గ్రామంలోని రహదారుల పరిస్థితి ఇంతకుముందు ఆందోళనకు కారణం కావడంతో, స్థానికులు ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టిని తీసుకెళ్లారు. సమస్యకు పరిష్కారం సర్పంచ్ మొహార్లే బాపూజీ గ్రామాభివృద్ధి పారిశుద్ధ్య పరిశుభ్రతకు ప్రారంభమైంది. సర్పంచ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో గ్రామపంచాయతీ సిబ్బంది ప్రధాన రోడ్లలో నెలలుగా నిలిచిన చెత్త, చెదరాలను తొలగించారు. వీధుల్లో, కాలువల్లో వర్షాకాలంలో మురికి నిలవకుండా ప్రత్యేక పరిశీలన, శుభ్రతా కార్యక్రమాలు చేపట్టారు. వీధుల వైపు పెద్ద చెత్త కుప్పలు, చెరుకులు నిలిచిన ప్రాంతాలను సిబ్బంది రోజువారీ శ్రద్ధతో శుభ్రం చేశారు. స్థానికులు ఈ చర్యలను ఎంతో ఆహ్లాదకరంగా స్వీకరించారు.రోడ్లు, వీధులు చెత్తతో నిండిపోవడం వల్ల అపరిశుభ్రత వాతావరణం నెలకొంది.ఇప్పుడు రోడ్లు శుభ్రంగా మారాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. స్వచ్ఛమైన రోడ్లలో బయటకు సురక్షితంగా తిరగగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.సర్పంచ్ బాపూజీ మాట్లాడుతూ..ప్రతి పౌరుడి ఆరోగ్యం, గ్రామ ప్రతిష్టకు పారిశుద్ధ్యం కీలకం అని తెలిపారు. ప్రతి వీధి, ప్రతి రహదారిని శుభ్రంగా ఉంచేలా చర్యలు కొనసాగిస్తాం అని పేర్కొన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యంపై అవగాహన పెంచడం మా ప్రాధాన్యం అని ఆకాంక్షించారు. వర్షాకాలం ముందే ప్రతి రహదారి, కాలువ శుభ్రం చేయబడతాయని ఆకాంక్షించారు.సర్పంచ్ బాపూజీ నిరంతరం కృషితో శుభ్రత నిర్వహణ కార్యక్రమాలు చేపట్టారు. రోడ్లపై నిలిచిన చెత్త తగ్గడంతో గ్రామంలో స్వచ్ఛ భారత్ గా సంచరించుకుంది. సర్పంచ్ ప్రణాళికలో గ్రామంలోని ప్రతి కుటుంబం, వ్యక్తి పారిశుద్ధ్యంపై అవగాహన పెంచేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడతాయని సర్పంచ్ బాపూజీ సూచించారు. స్కూల్ పిల్లల కోసం ప్రత్యేక అవగాహన తరగతులు, గ్రామస్తులకు చెత్త వేరు చేసి పారిశుద్ధ్యం పాటించే మార్గదర్శకాలు ఇవ్వబడతాయన్నారు.ప్రతి వీధి కోసం రక్షణ మరియు శుభ్రతా పర్యవేక్షణ కొనసాగుతుందని సర్పంచ్ తెలిపారు. గ్రామం కొత్త రూపంలోకి మారిందని స్థానికులు తెలిపారు. సర్పంచ్ కృషితో సరండి గ్రామం సురక్షిత, శుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని పొందిందని భావించారు.గ్రామపంచాయతీ తీసుకున్న చర్యలు గ్రామవాసుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచడంతో పాటు, పర్యావరణ పరిరక్షణ, అవగాహన పెంపుకు కూడా దోహదం చేశారు. గ్రామంలోని చెత్త సమస్యకు పూర్తి పరిష్కారం సాధించడమే కాక, సర్పంచ్ భవిష్యత్తులో కూడా గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీస్తారు అని ఆశించారు. సరండి గ్రామం భవిష్యత్తులో కచ్చితమైన పారిశుద్ధ్య విధానాల నమూనా గ్రామంగా నిలుస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు

- నేటితో ప్రచారానికి తెర...
- గెలుపు పటంపై ఎవరి గీత బలంగా ఉంది...?




**మంచిర్యాల, 8, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):** మొదటిసారిగా ఏర్పాటైన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రం తో ముగియనుండటంతో, ఇప్పుడు రాజకీయ వాతావరణం మొత్తం ఫలితాల అంచనాల వైపు మళ్లింది. 60 డివిజన్లలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్,టిఆర్పి ,బిఎస్పి తో పాటు చిన్న పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉండగా, ఈ ఎన్నికలు కేవలం స్థానిక పాలనకే పరిమితం కాకుండా రాష్ట్ర రాజకీయాలకు సూచికగా మారాయి.

**కాంగ్రెస్‌పార్టీ : అధికార హోదా – సంస్థాగత బలం.............**కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో అధికారంలో ఉన్న పార్టీగా తన బలాన్ని పూర్తిగా వినియోగించుకుంటున్నది . ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఇతర రాష్ట్ర,కేంద్ర ఈ పార్టీ నాయకుల విస్తృత పర్యటన పార్టీకి ప్రధాన ఆయుధంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సింగరేణి కార్మికులకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలు కాంగ్రెస్ ప్రచారంలో ప్రధానంగా వినిపించాయి. ప్రత్యేకంగా శ్రీరాంపూర్ ఏరియాలో కార్మికుల ఓటు బ్యాంక్ కాంగ్రెస్‌కు కీలకం. ఐఎన్‌టీయూసీ ప్రాతినిధ్య గుర్తింపు సంఘంగా కొన సాగుతుండటం, అలాగే ఈ యూనియన్ జనరల్ సెక్రటరీ, తెలంగాణా మినిమమ వేజెస్ చైర్మెన్ జనక్ ప్రసాద్ తో పాటు కేంద్ర నాయకులు జెట్టి శంకర్ రావు, ఇతర నాయకులు కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఉన్న అన్ని కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని చేస్తున్న ఎన్నికల ప్రచారం పార్టీకి మానసిక ఆధిక్యాన్ని ఇచ్చిందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే, అధికార వ్యతిరేకత అంశం ఎంత మేరకు ప్రభావం చూపుతుందో చూడాలి.

**బీజేపీ పార్టీకి ఆత్మవిశ్వాసంతో కూడిన దూకుడు............... :** బీజేపీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర గంగాధరరావు ఫడ్నవిస్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, బీజేపీ రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు ప్రచారంలో పాల్గొనడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో రఘునాథ్ ఎర్రవల్లి సాధించిన 40 వేలకు పైగా ఓట్లు పట్టణ ప్రాంతం ఎన్నికలు కావడంతో ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా ఓట్లు పడతాయని బీజేపీకి ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. బీసీ మేయర్ అభ్యర్థి ప్రకటన ద్వారా బీజేపీ సామాజిక సమీకరణపై స్పష్టమైన వ్యూహంతో ముందుకు వెళ్లిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే స్థానిక స్థాయి సంస్థాగత బలం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో పోలిస్తే తక్కువగా ఉందన్న వాదన కూడా వినిపిస్తోంది.

**బీఆర్ఎస్ లో కేడర్‌పైనే ఆశలు.................:** ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ ఈ ఎన్నికలను తన రాజకీయ పునరుద్ధరణకు అవకాశంగా చూస్తోంది. రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు ఎన్నికల ప్రచారం పార్టీ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపింది. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు,అతని కుటుంబ సభ్యులు రాష్ట్ర నాయకులు రంజిత్ కుమార్ ప్రచారం, అలాగే సింగరేణి ప్రాంతం శ్రీరాంపూర్ ఏరియాలో పార్టీ అనుబంధ కార్మిక సంఘం టిబిజికెఎస్ ప్రచారం తో ఈ ఎన్నికల్లో గెలిచి ఈ ప్రాంతం లో పూర్వ వైభవాన్ని పొందాలని భావిస్తున్నారు. అయితే గత పాలనపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాలు, పార్టీపై ఉన్న అసంతృప్తి ఓటింగ్‌లో ఎంత మేరకు ప్రభావం చూపుతాయన్నది ప్రశ్నార్థకంగా ఉంది. అయినప్పటికీ, పార్టీకి ఉన్న సంప్రదాయ ఓటు బ్యాంక్ కొన్ని డివిజన్లలో బీఆర్ఎస్‌ను పోటీలో నిలబెడుతుందన్న అంచనాలు ఉన్నాయి.

**కీలకంగా మారిన కార్మిక ఓటు బ్యాంకు .......................:** మంచిర్యాల జిల్లాలోని మున్సిపల్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల ఓట్లు గెలుపు-- ఓటముల్లో కీలక పాత్ర పోషించనున్నాయి. కార్మిక సంఘాల ప్రభావం, గుర్తింపు సంఘం ఎవరితో ఉన్నదన్న అంశం ఓటర్ల నిర్ణయాన్ని ప్రభావితం చేసే అంశంగా మారింది. ఇదే అంశం కాంగ్రెస్‌కు కొంత అనుకూలంగా ఉన్నప్పటికీ, వ్యక్తిగత అభ్యర్థుల ఇమేజ్ కూడా తుది ఫలితాల్లో కీలకంగా మారే అవకాశం ఉంది.

**కుల సమీకరణ -- బీసీల పాత్ర...........:** ఈ ఎన్నికల్లో బీసీల పాత్రపై అన్ని పార్టీలూ ప్రత్యేక దృష్టి పెట్టాయి. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బిసి కి రేజేర్వుడు కావడం తో ఈ పదవిపై బీసీ సమీకరణ ఎంత ప్రభావం చూపుతుందన్నది ఓట్ల లెక్కింపు తర్వాతే స్పష్టమవుతుంది. మహిళా అభ్యర్థులు, కొత్త ముఖాలు ఎక్కువగా బరిలో ఉండటం ఓటర్లలో కొత్త ఆలోచనలకు దారితీయవచ్చన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది.

**తుది మాటగా చెప్పాలంటే ..**ప్రచారం ముగియ బోతున్న, నేటి సాయంత్రం ముగిసినా రాజకీయ వేడి ఇంకా చల్లారదనే చెప్పాలి. ఈ నెల 11న ఓట్ల లెక్కింపు, 13న ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో...మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయ భవిష్యత్తు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతుందో చూడాలి. ఈ ఫలితాలు కేవలం మున్సిపల్ పాలక మండలినే కాదు, జిల్లాలో భవిష్యత్ రాజకీయ దిశను కూడా నిర్ధారించే సూచికగా మారనున్నాయి.

# పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి







జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 8, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఆదివారం మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 8కమిషనర్ అన్వేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని , ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరుగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిసిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియ జేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ రోజున ఓటింగ్ సంబంధిత ప్రతి నమూనాను పూర్తిగా నింపాలని, పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో పొర పాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంత్ సేవాలాల్ మహరాజ్ వారోత్సవాలను విజయవంతం చేయాలి

**జన్నారం, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి) :** ఈనెల 20వ తేదీన నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గంలో నిర్వహించే సంత్ సేవాలాల్ మహారాజ్ వారోత్సవాలకు బంజారులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు రాజేష్ నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ వారోత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌లు హాజరవుతున్నారు. కార్యక్రమంలో భాగంగా గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నందున ఖానాపూర్ నియోజక వర్గానికి వచ్చే గిరిజనులు తమ సమస్యలకి సంబంధించిన వినతిపత్రాలను ఇవ్వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు మోహన్ నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేయండి

ఆసిఫాబాద్ ప్రజలకు కోవ లక్ష్మీ పిలుపు




**ఆసిఫాబాద్ టౌన్ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ మునిసిపల్ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం ఎమ్మెల్యే కోవ లక్ష్మీ విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి చిలువేరు వెంకన్న, 7వ వార్డు అభ్యర్థి తఅుకు భార్గవి, 17వ వార్డు అభ్యర్థి యండీ అహ్మద్‌లకు మద్దతుగా స్థానికులను ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మీ మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీనే సరైన ఎంపిక అని స్పష్టం చేశారు. ఆసిఫాబాద్ పట్టణం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవనీయులు కేసీఆర్‌కు ఇది గొప్ప బహుమతిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శివకుమార్ భిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మహిళా అభ్యర్థి చిలువేరు జ్యోతి శ్రీనివాస్ జోరుగా ఎన్నికల ప్రచారం



**మంచిర్యాల, 8, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థి చిలువేరు జ్యోతి శ్రీనివాస్ ఆదివారం తన ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి డివిజన్ అంతటా విస్తృతంగా పర్యటిస్తూ గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లా డుతూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను కార్పొరేటర్‌గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలులో ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం ద్వారా రావాల్సిన అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తానని ఆమె హామీ ఇచ్చారు. అలాగే డివిజన్‌లో ఉన్న మౌలిక వసతుల సమస్యలు, ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తానని తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు ఆశీస్సులతో తనకు ఈ అవకాశం లభించిందని పేర్కొన్నారు. "అధికార పార్టీకి ఓటేద్దాం... అభివృద్ధి బాట పట్టేద్దాం" అనే నినాదంతో ప్రజల ముందుకు వెళ్లి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు. తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే వేసి తనను గెలిపించాలని, ఆశీర్వదించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజల శ్రేయసే తన ధ్యేయమని, డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. ప్రజల నుంచి అనూహ్యమైన సానుకూల స్పందన లభిస్తున్నదని, ఈ డివిజన్‌లో తన గెలుపు ఖాయమని చిలువేరు జ్యోతి శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు.



## అక్రిడిటేషన్ కార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ:జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ బి.యం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి ప్రతినిధి): అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్,కలెక్టర్ బి.యం.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.సమాచార



పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్ వెబ్ సైట్ ప్రారంభించడం జరిగిందని, 2026-28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని,అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా యాజమాన్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని,అట్టి జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి https://ipr.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.

## విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా నూతన ఆవిష్కరణలు చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గద్వాల ఆనంద నిలయం వసతి గృహంలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను కలెక్టర్ ముఖ్యఅతిథిగా



పాల్గొని ప్రారంభించి,విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సైన్స్ ఎంతో అభివృద్ధి చెందుతుందని అందుకు అనుగుణంగా విద్యార్థి దశ నుంచే కొత్త విషయాలను కనిపెట్టేందుకు విద్యార్థులకు అవసరమైన సహాయ,సహకారాలను అందించడం జరుగుతుందన్నారు.జిల్లాలోని అన్ని ఎస్సి సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ఇక్కడ తమ ప్రదర్శనలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ప్రతి ప్రదర్శన గురించి విద్యార్థులు క్షుణ్ణంగా కలెక్టర్ కు వివరించారు.విద్యార్థుల ప్రదర్శనలను తిలకించిన కలెక్టర్ వారిని ప్రశంసించారు.అనంతరం పలువురు విద్యార్థులు తమ యోగాసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, వార్డెన్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదో వార్డులో ప్రచారంలో పాల్గొన్న ఆజం అలీ

- కలిగిరి భాగ్యలక్ష్మి బాలయ్య ను గెలిపించండి
- కల్వకుర్తిలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థి కలిగిరి భాగ్యలక్ష్మి బాలయ్య తో కలిసి మాజీ హోమ్ మినిస్టర్ తనయుడు ఆజం అలీ ఆదివారం వార్డులో ముమ్మరంగా అభ్యర్థితో ప్రచారం నిర్వహించి వార్డులో ఉన్న మైనార్టీలకు టిఆర్ఎస్ అభ్యర్థికి తమ అమూల్యమైన ఓట్లు వేయాలని కాలనీలో ఉన్న మైనార్టీ నాయకులకు ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 8వ వార్డులో బరిలో ఉన్న కలిగిరి భాగ్యలక్ష్మి బాలయ్యను కాలనీవాసులు



అత్యధిక ఓట్లు వేసి కౌన్సిలర్గా అవకాశం కల్పిస్తే, ఈ కాలనీ ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యామని ఆయన జోష్యం చెప్పారు. కాలనీ అభివృద్ధి కొరకై కాలనీలో ఉన్న అన్ని సామాజిక కులాలు కౌన్సిలర్ గా ఒక అవకాశం కల్పిస్తే, కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు మైనార్టీ నాయకుడు జహీర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 12న దేశవ్యాప్త సమ్మె - టి యు సి ఐ పోస్టర్ ఆవిష్కరణ

నర్వ ఫిబ్రవరి ప్రజా జ్యోతి
ఈనెల 12వ తేదీన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని టి యు సి ఐ సంఘంలో ఉన్న కార్మిక వర్గం అందరూ పాల్గొనాలని టి యు సి ఐ సమ్మె గోడపత్రికలను ఆదివారం నారాయణ పేట జిల్లా నర్వh మండలం యాంకి గ్రామపంచాయతీ ముందు టి యు సి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.అరుణ్ కుమార్ గ్రామపంచాయతీ వర్కర్లు ఆవిష్కరించండం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలన్నీ హక్కుల్ని ఆరించడానికి, కుదించడానికి రద్దు చేయడానికి పూనుకున్న బిజెపి పార్టీ విధానానికి వ్యతిరేకంగా ఉద్యోగులు కార్మికులు ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి పెట్టుబడుదారులకి దాసోహం అయ్యారని ఎద్దేవా చేశారు. గత 11 సంవత్సరాలుగా బీజేపీ పార్టీ రైతంగానీ,కార్మికులు, ప్రజలను వంచించిందని ఎద్దేవా చేశారు. కావున సమ్మె రోజు అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్నం శీను , ఉప్పరి నవీన్, ఎల్లప్ప ,ఆనంద్ , ఆజప్ప తదితరులు పాల్గొన్నారు



# మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి

- - వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా
- - ట్యాంక్ బండ్ నుంచి ఎండ బెట్ల వరకు భారీ ర్యాలీ
- - జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూలు జిల్లా మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు ఎండబెట్ల గ్రామవాసులు తమను తమ బిడ్డగా ఓట్లు వేసి గెలిపించాలని బిజెపి అభ్యర్థి వంగ శ్రీనాథ్ గౌడ్ అభ్యర్థించారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు నరేందర్ రావు నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ నాగేందర్ గౌడ్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ దిలీప్ నాయక్ జెండా ఊపి ర్యాలీని ట్యాంకబండ్ నుంచి ప్రారంభించారు. ర్యాలీలో పెద్ద ఎత్తున యువత కాలనీవాసులు పాల్గొని ట్యాంక్ బండ్ మీదుగా ఎండబెట్ల గ్రామానికి చేరుకున్నది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ చదువుకున్న వ్యక్తి బిజెపి బలపరిచిన అభ్యర్థి, వంగ శ్రీనాథ్ గౌడ్ ను తమ అమూల్యమైన ఓటును వేసి కాలనీవాసులు ఆశీర్వదించాలని జిల్లా అధ్యక్షుడు నరేందర్ రావు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రాలు గాని పట్టణాలు గానీ పల్లెలు అభివృద్ధి చెందాలంటే, కేవలం డబల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యమవుతుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. మా అభ్యర్థి చదువుకున్న వ్యక్తి యువకుడు మేధావి అయిన



అభ్యర్థిని గెలిపించుకుంటే..మీ గ్రామ సమస్యలన్నీ తీరిపోతాయని కాలనీవాసులకు వారు సూచించారు. మా అభ్యర్థి మృదు స్వభావి అజాతశత్రువు అయిన యువకునికి పార్టీలకు అతీతంగా ఓటు వేసి గెలిపించాలని కోరారు. అదేవిధంగా కౌన్సిలర్ అభ్యర్థి వంగ శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ ఒక్క మారు ఎండబెట్ల గ్రామస్తులు తమను అవకాశం కల్పిస్తే, నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో ఒకటో వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని భరోసా కల్పించారు. కాలనీ అభివృద్ధి చెందాలంటే చదువుకున్న యువతకు అవకాశం కల్పించాలని.. ఇలాంటి సమయాల్లో డబ్బుతో ముడి పడకుండా వ్యక్తిత్వాన్ని చూసి తమ అమూల్యమైన ఓటును వేసి నన్ను గెలిపించాలని కాలనీ వాసులకు కౌన్సిలర్ అభ్యర్థి వంగా శ్రీనాథ్ గౌడ్ , విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు ఎండబెట్ల గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల కల్పన కొరకు, వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని అహర్నిశలు కాలనీ అభివృద్ధికి




దోహదపడుతానని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు ర్యాలీలో భాగంగా వచ్చిన రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులకు స్వాగతం పలుకుతూ కౌన్సిలర్ అభ్యర్థి వంగ శ్రీనాథ్ గౌడ్ వారిని శాలువాతో సత్కరించారు. ర్యాలీలో పాల్గొన్న నాయకులు బిజెపి మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ దిలీప్ నాయక్,బిజెపి పార్టీ జిల్లా ఇంచార్జ్ నాగేందర్ గౌడ్, నాయకులు కాలనీ యువత తదితరులు పాల్గొన్నారు

## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు తమ సొంత పురపాలికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా






సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు ఆదివారం గద్వాల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.పోస్టల్ బ్యాలెట్ కు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారని, వారికిచ్చిన ఫామ్ లలో వివరాలను పరిశీలించారు.హెల్ప్ డెస్క్ వద్ద సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు చేశారు.పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకొని వినియోగించుకోని వారి వివరాలను,ఎంతమంది వినియోగించుకున్నారో వివరాలను సంబంధిత రిజిస్టర్లో నిబంధనల ప్రకారం నమోదు చేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు.మునిసిపాలిటీలో వార్డుల వారీగా ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు వచ్చిన వారి వివరాలు సరిచూసుకోవాలని సూచించారు.పోస్టల్ బ్యాలెట్ బాక్స్ కు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీలు వేయాలన్నారు.పోస్టల్ బ్యాలెట్ విధులు నిర్వహించే సిబ్బంది పనితీరును పరిశీలించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలన్నారు.పోస్టల్ బ్యాలెట్స్ ప్రక్రియ పూర్తయ్యాక ఆయా వార్డుల వారీగా వచ్చిన పోస్టల్ బ్యాలెట్స్ ను సంబంధిత ప్రిసైడింగ్ అధికారులకు అప్పగించాలని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్,మాస్టర్ ట్రైనర్స్ వెంకటేష్,విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## ఏడో వార్డ్ అభ్యర్థి.. అనంత అలివేలమ్మను భారీ మెజార్టీతో గెలిపించండి

- వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం
- మౌలిక వసతులకు కృషి చేస్తాం
- అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డ్ అభ్యర్థి అనంత అలివేలమ్మను భారీ



మెజార్టీతో గెలిపించాలని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం చెన్నకేశవ ఆలయ వద్ద, అభ్యర్థి కాలనీ వాసులతో కలిసి కాలనీలో కలియ తిరుగుతూ ముమ్మురంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఏడవ వార్డు అభ్యర్థి అనంత అలివేలమ్మను మీ అమూల్యమైన ఓటును 11వ తేదీ నాడు చేతి గుర్తుకు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఆకాంక్షించారు. కాగా అలివేలమ్మను సిసి రోడ్ కల్పనకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ప్రధాన సమస్య మైన బుడుగజంగాలకు పట్టాలిస్తామన్నారు. కాలనీలో ముత్యాలమ్మ గుడి ఏర్పాటుతోపాటు స్కూల్లో 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు తమను ఓటు వేసి గెలిపిస్తే.. పదవ తరగతి వరకు స్కూల్ ని



గెలిపిస్తే కాలీనీలో ఉన్న మౌలిక వసతులు అయిన సిసి రోడ్లు, డ్రైనేజీ కరెంట్తో పాటు విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి వార్డు అభివృద్ధి పరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. పల్లెలు పట్టణాలు అభివృద్ధి చెందాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఏది ఏమైనా కాలనీవాసులు ఒక్క మారు మా అభ్యర్థిని గెలిపించాలని కాలనీ వాసులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కాలనీలో హనుమాన్ దేవాలయం పూనమ్ ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా చెన్నకేశవ ఆలయం వద్ద ముఖద్వారం ఏర్పాటుతోపాటు అప్డేట్ అవుతుందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా అభ్యర్థి మాట్లాడుతూ ఒక్క మారు 7వ వార్డ్ అభ్యర్థి అనంత అలివేలమ్మను తమ అమూల్యమైన ఓటు వేసి తమను ఆశీర్వదించాలని కౌన్సిలర్ అభ్యర్థి అనంత అలివేలమ్మ కాలనీవాసులకు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఏడవ వార్డు యువ నాయకుడు హర్షవర్ధన్ రెడ్డి, చంద్రయ్య, బాలస్వామి, మల్లేష్, వేముల రాములు, బాలామని కాశన్న, గుడ్ల నర్వ మల్లేష్, మల్లేష్ యాదవ్ యువకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్నారు

## కులమతాలకు తావులేదు... అభివృద్ధే లక్ష్యం

- 7వ డివిజన్లో బీఆర్ఎస్ అభ్యర్థి పటేల్ సంగీత జోరుగా ఇంటింటి ప్రచారం

మహబూబ్నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :
“కులమతాలు వద్దు… అభివృద్ధి ముద్దు” అనే నినాదంతో 7వ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పటేల్ సంగీత ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. డివిజన్ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిసి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానికులతో మమేకమై సమస్యలు తెలుసుకుంటూ, అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డివిజన్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు. రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాల ఏర్పాటు, పేదల సంక్షేమ పథకాలు వంటి అంశాల్లో జరిగిన పనులను గుర్తుచేశారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి తీసుకురావడానికి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల ప్రతి వర్గానికీ లబ్ధి చేకూరిందని, కులమత భేదాలు లేకుండా



అందరికీ సమానంగా సేవలందించడం తమ పార్టీ ప్రత్యేకత అని తెలిపారు. డివిజన్ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పటేల్ సంగీతకు మద్దతుగా నినాదాలు చేశారు. డివిజన్లో బీఆర్ఎస్కు అనుకూల వాతావరణం కనిపిస్తోందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశాయి. కులమతాలు వద్దు అభివృద్ధి ముద్దు అనే నినాదం తో 7 వ డివిజన్ లో బీఆర్ ఎస్ పార్టీ తరపున పటేల్ సంగీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం డివిజన్ ను ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడిగారు రెండవసారి బరిలో దిగిన పటేల్ సంగీత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## బిజెపి పార్టీకి ఓటు వేసి తనను ఏడవ వాడు కౌన్సిలర్ గా ఎంపిక చేయండి

కొల్లాపూర్ ఫిబ్రవరి 7 ప్రజా జ్యోతి
బిజెపి పార్టీ అభ్యర్థిగా కొల్లాపూర్ మున్సిపాలిటీలోని ఏడవ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న బిజెపి పార్టీ అభ్యర్థి ఉడత శిరీష



(మాధవి) ఏడవ వార్డులో ఆదివారం రోజు విస్తృతంగా ప్రచారం చేశారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏడవవార్డులో ఉడుత శిరీష ఆమె మద్దతుదారులు వార్డులోని ఇల్లు తిరుగుతూ ఓటర్లను కలుసుకుంటూ వారికి నమస్కరిస్తూ ఏడవ వార్డు కౌన్సిలర్గా పోటీ చేస్తున్న తన గుర్తు కమలం గుర్తు అని, కమలం గుర్తుపై ఓటు వేసి తనను ఏడవార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని ఉడుత శిరీష ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## 21వ డివిజన్లో వికసిస్తున్న కమలం

- బీజేపీ అభ్యర్థి గుండ సంతోష్కు పెరుగుతున్న ప్రజా మద్దతు – ఇంటింటి ప్రచారానికి ఉత్సాహ స్పందన

మహబూబ్నగర్, ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి బ్యూరో ) :
మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్లో బీజేపీ అభ్యర్థి గుండ సంతోష్కు ప్రజల మద్దతు రోజురోజుకూ పెరుగుతోంది. డివిజన్ వ్యాప్తంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలిసి అభివృద్ధి, పారదర్శక పాలన కోసం కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు. ప్రచారంలో భాగంగా స్థానిక సమస్యలను తెలుసుకుంటూ డ్రైనేజీ, రహదారులు,



తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసే నాయకత్వం అవసరమని, కేంద్ర ప్రభుత్వ పథకాలను డివిజన్కు తీసుకువచ్చి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.
“మన డివిజన్ అభివృద్ధి మన చేతుల్లోనే ఉంది… కమలం గుర్తుకు ఓటు వేస్తేనే మార్పు సాధ్యం” అంటూ గుండ సంతోష్ ఓటర్లను ఆకర్షిస్తున్నారు. యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొని ఆయనకు మద్దతుగా నినాదాలు చేశారు. డివిజన్లో బీజేపీకి అనుకూల వాతావరణం కనిపిస్తోందని, ఈసారి కమలం జెండా ఎగురవేయడం ఖాయమని పార్టీ శ్రేణులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## నరువలో రోడ్డు పొడవునా నైన్ మీటర్ పోల్స్ తో విద్యుత్తు మరమ్మత్తులు



నర్వ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి
నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో గత కొన్ని ఏళ్లుగా చిన్న తంబాలకు చిక్కుముడిలా ఉన్నచిన్న విద్యుత్ వైర్లను వేరువేరుగా చేస్తూ ఎంపీడీవో ఆఫీసు నుండి గజలమ్మ కాలనీ వరకు ఉన్నటువంటి ఏడు మీటర్ల పాత స్తంభాలను తొలగించి వాటి స్థానంలో 9 మీటర్ల స్తంభాలను అమరుచుతూ విద్యుత్తు మరమ్మత్తులు చేపట్టారు, ఈపాల్గొన్నారు మరమ్మతుల కారణంగా మండల కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు అంతరాయం కలిగింది, ఇట్టి పనుల వద్ద ఏఈ రాజేందర్ గౌడ్, విద్యుత్తు సిబ్బంది పాల్గొన్నారు

## పరకాలను స్మార్ట్ సిటీగా మార్చేది బీజేపీతోనే

**- బిజెపి ఎంపీ ఈటల రాజేందర్**



**పరకాల, ఫిబ్రవరి 08,(ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆదివారం పరకాల పట్టణంలో పర్యటించారు. ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ ఆధ్వర్యంలో, పట్టణ అధ్యక్షుడు గాజు నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ కార్నర్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, పరకాలను నిజమైన స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దగలిగేది ఒక్క బీజేపీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. టీఆర్ఎస్ గత వైఫల్యాలు, కాంగ్రెస్ వర్తమాన పాలనలోని లోపాలను ఆయన ఎండగట్టారు. ఎల్ఐసీ కార్యాలయం నుంచి బస్టాండ్ కూడలి వరకు జరిగిన భారీ ర్యాలీలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణమంతా కాషాయ జెండాలతో కళకళలాడింది. కేంద్ర ప్రభుత్వ పథకాలతోనే గ్రామాలు, మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమని, మార్పు కావాలంటే బీజేపీ అవసరమని ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. సమావేశంలో హనుమకొండ జిల్లా ఇంచార్జ్ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, పరకాల ఎన్నికల ఇంచార్జ్ ,వరంగల్ తూర్పు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎర్రబెల్లి ప్రదీప్ రావు, పరకాల మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

**మాజీ ఎమ్మెల్యే చల్లా**





**పరకాల, ఫిబ్రవరి 08, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 15వ, 21వ, 22వ వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు వేణుగోపాల మూర్తి, ఒంటేరు చక్రి, వీరేష్ రావు గెలుపును కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల కో ఆర్డినేటర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని,కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు ఇప్పటికే గుర్తించారని,మున్సిపాలిటీలో అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల ద్వారా బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో పరకాల పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేస్తూ, మళ్లీ అదే అభివృద్ధి కొనసాగాలంటే టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు



**శాయంపేట ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి :** భూపాలపల్లిలో జరగబోయే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన,ప్రగతి బాట బహిరంగ సభకు మండలంలోని పత్తిపాక గ్రామం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జి ఐలయ్య కాంగ్రెస్ పార్టీ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.

కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ సీఎం జిందాబాద్ అంటూ కార్యకర్తల నినాదాలతో గ్రామంలో మారుమోగాయి, సభకు తరలిన వెళ్లిన వారిలో జంగారెడ్డి, వెంకట్ రాజు రెడ్డి, రాజిరెడ్డి, హైదర్,రాజు, బిక్షపతి,నరేష్, ప్రకాష్, సురేందర్, స్వామి, పైడి తదితరులు ఉన్నారు.

## మాన్సింగ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో రూట్ మ్యాప్ బోర్డు ఏర్పాటు



**తరిగొప్పుల, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి) :** మాన్సింగ్ తండా గ్రామపంచాయతీ శివారులో గల నాలుగు రోడ్ల వద్ద మాన్సింగ్ తండా సర్పంచ్ కత్తుల కొమరయ్య, ఉపసర్పంచ్ సుమన్ ఆధ్వర్యంలో గ్రామస్తులందరూ కలిసి రూట్ మ్యాప్ బోర్డును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కత్తుల కొమరయ్య మాట్లాడుతూ, గ్రామానికి వచ్చే ప్రయాణికులు, ప్రజలకు దారి గుర్తింపు సులభంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ రూట్ మ్యాప్ బోర్డును ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే పనులను గ్రామస్తుల సహకారంతో చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాలబాయ్ తండా సర్పంచ్ సభావాట్ అల్పతి, గ్రామస్తులు లాకావత్ సంపత్, రవి, తిరుపతి, సురు, సురేష్, వీరన్న, బుక్య నరసింహులు, లాకావత్ రాజు తదితరులు పాల్గొనగా, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

**7, 11వ వార్డుల్లో డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఇంటింటి ప్రచారం**





**పరకాల, ఫిబ్రవరి 08,(ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ పార్టీ ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో పరకాల బీజేపీ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ 7వ, 11వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పరకాల పట్టణంలోని ఏడో వార్డులో బీజేపీ అభ్యర్థి ఆర్పి జయంత్ లాల్‌ను, 11వ వార్డులో బీజేపీ అభ్యర్థి మార్త రాజ భద్రయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఆదివారం పరకాల పట్టణంలోని విలీన గ్రామమైన సీతారాంపురం ఏడో వార్డుతో పాటు పట్టణంలోని ఏడో వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. అదేవిధంగా 11వ వార్డులో కూడా బీజేపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం, ఉచిత గ్యాస్, రైతుల కోసం పీఎం కిసాన్ యోజన వంటి అనేక సంక్షేమ పథకాలు నరేంద్ర మోడీ నాయకత్వంలోనే సాధ్యమయ్యాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీజేపీకి పరకాల ప్రజలు పట్టం కట్టాలని ఆయన కోరారు. డాక్టర్ సంతోష్ కుమార్ ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. “సార్ మీరు చెప్పిన వారికే ఓటు వేస్తాం” అంటూ పలువురు ఓటర్లు ధీమా వ్యక్తం చేశారు. సంతోష్ కుమార్ ప్రచారంతో పరకాలలో బీజేపీ అభ్యర్థుల ప్రచారం రోజురోజుకు మరింత బలపడుతుందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# అద్భుతంగా పరిశుభ్రత పనులు

- మేడారం జాతర పరిసరాలు ముస్తాబు
- పరిశుభ్రతలో డిపిఓ వెంకయ్య ప్రత్యేక చొరవ





**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 08 ప్రజా జ్యోతి :** ప్రపంచ ప్రసిద్ధ మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా పరిసర ప్రాంతాలు పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉండేలా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. డిపిఓ వెంకయ్య ఆధ్వర్యంలో పరిశుభ్రత పనులు అద్భుతంగా, ముమ్మరంగా కొనసాగుతున్నాయి. జాతర పరిసరాల్లో ఎక్కడా దోమలు, ఈగలు, దుర్వాసన రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల మందు పిచికారీ చేయడం వంటి పనులను పరిశుభ్రత కార్మికులు నిరంతరంగా చేపడుతున్నారు. ఆలయ పరిసరాలు, భక్తుల రాకపోకల మార్గాలు, వసతి ప్రాంతాలు అన్నింటినీ శుభ్రంగా ఉంచుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్న పరిశుభ్రత కార్మికుల సేవలను భక్తులు ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో జాతర జరగడం వల్ల భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం మరింత పెరిగిందని పలువురు తెలిపారు. ఈ సందర్భంగా డిపిఓ వెంకయ్య మాట్లాడుతూ “మేడారం జాతరకు వచ్చే ప్రతి భక్తుడికి శుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే మా లక్ష్యం. దోమలు, ఈగలు, దుర్వాసన లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. పరిశుభ్రత కార్మికుల కృషితో జాతర పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతున్నాం. భక్తులు కూడా సహకరించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నాం” అని తెలిపారు.

మేడారం జాతరలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ డిపిఓ వెంకయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ చర్యలు అందరి మన్ననలు పొందుతున్నాయి

# ఆదివాసి న్యాయ కళాశాల కోసం దీక్షలు





**వెంకటాపురం, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి) :** షెడ్యూల్ ఏరియాలో ఆదివాసుల భూ భాగమైన భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని భద్రాచలం ఐటిడిఏ దురుగా ఆరు రోజుల నుండి దీక్షలు కొనసాగిస్తున్నామని జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు. ఆదివారం వెంకటాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..చభద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని జిఎస్పి 2000 సంవత్సరం నుండి పోరాటం చేస్తుంటే ఏ ఒక్క ఆదివాసి ఎమ్మెల్యే కూడా ఎందుకు మద్దతు పలుకడంలేదు,అసెంబ్లీలో ఎందుకు మాట్లాడటం లేదు,మీరు నిజమైన ఆదివాసి ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీలో మాట్లాడాలని ఆయన ఘాటుగా విమర్శించారు. భూమిపై,నీటిపై,అడవిపై సర్వహక్కులు ఆదివాసీలకే ఉంటాయని ఐక్యరాజ్యసమితి చెబుతున్నప్పటికీ ఈ నీచమైన రాజకీయ పార్టీల వల్ల ఆదివాసి ఎమ్మెల్యేలు కుంటి పడిపోయారని ఆయన మండిపడ్డారు. ఏ రోజైనా అసెంబ్లీలో ఆదివాసి చట్టాలను అమలు చేయాలని అసెంబ్లీలో ఎందుకు మాట్లాడలేకపోతున్నారు. ఆదివాసి అని చెప్పుకొని ఆదివాసి చట్టాలకే తూట్లు పెడుతున్నారా,మీ జాతిని కాపాడుకో లేనప్పుడు రాజీనామాలు చేయవలసిందేనని ఆయన మండిపడ్డారు. ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు కోసం ఒక ప్రత్యేకమైన కమిటీని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అనిల్,సురేష్ బాబు,మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

### శివరామపురం గ్రామంలో

# అక్రమ మొరం తరలింపు



**అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు**

**రాయపర్తి ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా,రాయపర్తి మండలం, శివరామపురం గ్రామ పరిధిలోని 196 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమంగా మొరం తరలింపు, నిర్విరామంగా కొనసాగుతుండటంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు దళారులు ప్రభుత్వ భూమిని తమ స్వంత ఆస్తిలా భావిస్తూ భారీ టిప్పర్ వాహనాలతో మొరం తరలించడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం వాటిల్లుతోందని, పర్యావరణానికి తీవ్ర హాని జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఈ అక్రమ తవ్వకాల వల్ల భవిష్యత్తులో భూసరిహద్దుల వివాదాలు, భూగర్భ జలాల నష్టం, ప్రభుత్వ భూముల ఆక్రమణ పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ శాఖ నుంచి ఇప్పటివరకు ఎలాంటి తనిఖీలు లేదా చర్యలు కనిపించలేదని, సమాచారం ఉన్నప్పటికీ అధికారులు మౌనంగా వ్యవహరిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎవరిది? అధికారుల మౌనం వెనుక అధికార ఆంతర్యం ఏమిటని దుర్వినియోగమా లేక దళారులతో కుమ్మక్కా? పేదల భూముల విషయంలో కఠినంగా ఉండే వ్యవస్థ ప్రభుత్వ భూమి విషయంలో ఎందుకు మౌనం అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే 196 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో అక్రమ మొరం తరలింపును నిలిపివేసి, బాధ్యులైన దళారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై విచారణ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇది కేవలం ఒక గ్రామ సమస్య కాదని, ప్రభుత్వ ఆస్తుల రక్షణకు సంబంధించిన ప్రజాస్వామ్య బాధ్యత అని వారు స్పష్టం చేస్తూ, ఇప్పుడే అడ్డుకట్ట వేయకపోతే రేపు ప్రతి గ్రామంలో ఇదే పరిస్థితి పునరావృతమవుతుందని హెచ్చరిస్తున్నారు.

## మూడో వార్డులో కారు జోరు

**కౌన్సిలర్ అభ్యర్థి సృజన సుమంత్‌కు జర్నలిస్టుల మద్దతు**





**పరకాల, ఫిబ్రవరి 08, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపల్ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. పోలింగ్ సమయం సమీపిస్తుండటంతో బీఆర్ఎస్ పార్టీ వేగం పెంచింది. పరకాల మూడో వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి సృజన సుమంత్ ఇంటింటి ప్రచారంతో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. వార్డులో కారు గుర్తుకు పెరుగుతున్న ఆదరణతో ప్రచారంలో స్పష్టమైన జోరు కనిపిస్తోంది. పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో బీఆర్ఎస్ జెండాలు ఎగురవేయాలనే లక్ష్యంతో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకుసాగుతున్నారు. వ్యూహ--ప్రతివ్యూహాలతో ప్రత్యర్థి పార్టీల కంటే ముందువరుసలో నిలుస్తూ ప్రచారాన్ని మరింత ఉత్సాహంగా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో మూడో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి సృజన సుమంత్‌కు జర్నలిస్టులు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో ప్రచారం మరింత ఊపందుకుంది. అభ్యర్థి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వార్డు అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళుతుండటంతో ప్రజల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోంది.

## బీఆర్ఎస్‌కు జనసేన మద్దతు

**17వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి రజినీ నవీన్‌కు జనసేన అండ**



**పరకాల, ఫిబ్రవరి 08, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. 17వ వార్డులో జనసేన అభ్యర్థిగా ఉన్న ఇనుగాల భారతి బీఆర్ఎస్ అభ్యర్థి శనిగరం రజినీ నవీన్‌కు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు అధికారికంగా వెల్లడించారు. వార్డు అభివృద్ధే లక్ష్యంగా, బీఆర్ఎస్‌తో కలిసి పనిచేసి అభివృద్ధిలో భాగస్వాములవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఇనుగాల సందీప్ మాట్లాడుతూ, బీఆర్ఎస్‌తోనే పరకాల పట్టణం సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. 17వ వార్డు మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి శనిగరం రజినీ నవీన్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం జనసేన కార్యకర్తలు, అభిమానులు అందరూ కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

## నేడు నీటి సరఫరా బంద్

- బల్దియా ప్రధాన కార్యాలయం ముందు లీకేజీ
- పైప్ లైన్ కు కొనసాగుతున్న మరమ్మత్తు పనులు



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి):** బల్దియా ప్రధాన కార్యాలయం ముందు ప్రధాన పైపులైను కు లీకేజీ మరమ్మత్తు పనులు కొనసాగుతున్న దృష్ట్యా నేడు (సోమవారం) నగర పరిధి లోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు బల్దియా ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాసరావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రధాన పైప్ లైన్ కు లీకేజీ మరమత్తు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో నగర పరిధి లోని రంగంపేట,రాజీవ్ కాలనీ, పోతన నగర్,కాపువాడ, చెరబండ, రాజు నగర్,దుర్గాదేవీ కాలనీ,గాయత్రీ కాలనీ,విశాల్ మార్ట్,అభయాంజనేయ స్వామి టెంపుల్ ఏరియా,ప్రకృతి చికిత్సలయం,ద్వారక నగర్, మట్టెవాడ, కంటి ఆసుపత్రి, ఎన్ టి ఆర్ నగర్ ,ఆటో నగర్, ఎం జీ ఏం,హంటర్ రోడ్,కే ఎం సి,పోచమ్మ మైదాన్ తదితర ప్రాంతాల్లో నీటి సరఫరా ను నిలిపివేస్తున్నట్లు ఆయా ప్రాంత ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి బల్దియాకు సహకరించాలని ఇంచార్జి ఎస్ ఈ కోరారు.

## ఓటు మీరు వెయ్యండి.. మార్పు చేద్దాం.. కుశలత



బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 7 నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డ్ నుంచి కాంగ్రెస్ పార్టీ చైతు గుర్తు పార్టీ తరఫున శ్రీమతి పర్స కుశలత అనంతరావు కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీంగల్ మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపల్ గా పేరు తెస్తానని బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుస్తానని భీంగల్ పట్టణానికి కోర్టు తీసుకొని వచ్చే క్రమంలో ముందున్నానని అభివృద్ధిలో సిసి రోడ్లు డ్రైనేజీ వాటర్ సమస్యకు కాంగ్రెస్ పార్టీ నుంచి నిధులు తీసుకొని వచ్చానని 4 వార్డులో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని నన్ను ప్రజలందరూ ఆశీర్వదించి కౌన్సిలర్ గా ప్రజలు ఓటు వేసి తనను గెలిపిస్తే వార్డులో ఉన్న ప్రతి సమస్యను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 2వ వార్డ్‌లో నెలకొన్న తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల లోపాలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి మున్సిపాలిటీ ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడతానన్నారు. శ్రీమతి పర్స కుశలత అనంతరావు కాంగ్రెస్ పార్టీ చైతు గుర్తు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పని చేస్తానని, వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. శ్రీమతి పర్స కుశలత అనంతరావు ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తు పార్టీని గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు పత్రాలు అందజేత



సదాశివనగర్ ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండల కేంద్రంలోని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సదాశినగర్ మండల కేంద్రానికి ఇప్పటివరకు వందకు పైగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా స్థానికంగా అర్హులైన వారిని ఎంపిక చేసి పార్టీలకతీతంగా అందజేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులు పోతరాజు రజిత, ధప్పువిజయ, మర్కంటి లక్ష్మి, ఆస ఈరవ్వ, చిందం బాలరాజ్, చిందంగౌరీ లకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసినట్లు తెలిపారు. మా గ్రామానికి వందకు పైగా ఇందిరమ్మ ఇల్లు అందించిన ప్రజా ప్రభుత్వానికి గౌరవ శాసనసభ్యులు మదనన్న గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జగ్గ బాలరాజ్, గ్రామ అధ్యక్షులు చిందం రాజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆససురేష్, నాయకులు అర్జున్, చిన్నమనిరాజయ్య, రవి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి గడ్డపై షబ్బీర్ అలీ మున్సిపల్ ఎన్నికల ప్రచారం

- విపక్షాలపై విమర్శల గర్జన
- బిఆర్ఎస్ అవినీతి అడ్డా.. బిజెపి విభజన రాజకీయాల క్రీడ
-చేయి' గుర్తుతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం





కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 8. (ప్రజాజ్యోతి) కామారెడ్డి పట్టణంలోని 8, 12, 31, 33, 34, 35, 36, 37 వార్డులలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఉధృత స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన బిఆర్ఎస్ కుటుంబ పాలనను, బిజెపి ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ ప్రసంగం చేశారు. అబద్ధాల బిఆర్ఎస్. విభజన బిజెపి రెండింటినీ బంగాళాఖాతంలో కలపాలి మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపు. కాళేశ్వరం వారి ఏటీఎం.. ధరణి వారి ధనదాహం బిఆర్ఎస్ పై షబ్బీర్ అలీ నిప్పులు. పదేళ్ల కాలంలో నీళ్లు ఫామ్ హౌస్ కు, నిధులు కాంట్రాక్టర్ల జేబుల్లోకి వెళ్లాయి. నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఆకాంక్షలను కాలరాసి, కేవలం ఒక్క కుటుంబం మాత్రమే లబ్ధి పొందింది. ధరణి పోర్టల్ సామాన్య రైతులకు శాపంగా మారింది," అని షబ్బీర్ అలీ విమర్శించారు. బిజెపి - బిఆర్ఎస్ ఒకే నాణేనికి రెండు ముఖాలుబిజెపి ఎమ్మెల్యే వైఖరిని తప్పుబడుతూ, ఢిల్లీలో దోస్తీ - గల్లీలో కుస్తీ పడుతున్నట్లు ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయి. బిఆర్ఎస్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. ధరల పెరుగుదలతో సామాన్యుడి నడ్డి విరుస్తూ, మతం పేరుతో రాజకీయాలు చేయడం బిజెపి నైజమని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికారంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు భరోసా. సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణను అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని స్పష్టం చేశారు. మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ముందుకు సాగాలి కామారెడ్డి మున్సిపల్ కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి అభివృద్ధికి బాట వేయాలి. ఈ ప్రచారంలో వార్డు అభ్యర్థులు స్థానిక నాయకులు మరియు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సాయివిజ్ఞాన్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ




సదాశివనగర్ ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి ఎక్స్ రోడ్ లో గల శ్రీ సాయి విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. విశ్వం ఎడ్యుటెక్ సంస్థ నిర్వహించిన అబాకస్ వేదిక్ మాథ్స్ పోటీలలో విద్యార్థులు తరుణిక అబాకస్ విభాగంలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం, వేదిక్ మ్యాథ్స్ విభాగంలో సుదీష్నా రెడ్డి, కసన దాస్ రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది వారికి ట్రైనింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులను పాఠశాల రెస్పాండెంట్ రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్ అభినందించారు.

## కబడ్డీ పోటీల్లో గుర్జాల్ విద్యార్థినుల ప్రతిభ

గాంధారి, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న గుర్జాల్ గ్రామానికి చెందిన విద్యార్థినులు ఇటీవల నిర్వహించిన సీఎం కప్ కబడ్డీ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించారు. ఈ విజయంతో పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గంగారం, ఉప సర్పంచ్ వీణ--సురేష్, కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్ తదితరులు విజేతలైన విద్యార్థినులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. క్రీడలతో పాటు విద్యలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని, భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.



## ఇష్టపడి చదివితేనే రేపటి భవిష్యత్





మోర్తాడ్ ఫిబ్రవరి8(ప్రజా జ్యోతి) మారుతున్న ప్రపంచంలో సాంకేతికతలో కొత్త పుంతలు వస్తున్న వేళ ఇష్టపడి చదివితేనే లక్ష్యాన్ని చేరుకోవచ్చని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బోండ్ల రాజేందర్ అన్నారు. బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం మోర్తాడ్ లో జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులకు విజయ స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థులకు రాజేందర్ ప్రేరణాత్మకమైన విలువలతో కూడిన విషయాలపై అవగాహన కల్పించారు. నేడు విద్యా విధానాలతో పాటు భోధన పద్ధతులు కూడా మారుతున్నాయని ఇలాంటి పరిస్థితులలో ప్రతీ ఒక్కరు తాము నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా సమయం కేటాయించుకోవాలని అన్నారు. సెలఫోన్ లకు ఎంత దూరంగా వుంటే ఫలితం అంత త్వరగా పొందవచ్చని అన్నారు. పిల్లల సర్వతో ముఖాభివృద్ధి కోసం తల్లిదండ్రులు ఎంతో తపన పడతారని, వారి చెమట కష్టాన్ని గుర్తెరిగి అడుగు ముందుకు వేయాలని సూచించారు. ప్రపంచంలో ఎందరో మహనీయులు ముందుగా కష్టాల నుండే ముందడుగు వేశారని చరిత్ర ఇదే చెప్పుతుందని అన్నారు. ఎందరో మహనీయుల జీవిత గాథలను ఉదాహరణంగా చెబుతూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. రానున్నది పరీక్షల సీజన్ కాబట్టి ప్రతీ ఒక్కరు ప్రణాళిక బద్ధంగా సమయాన్ని కేటాయించుకుంటూ చదువుతే ఆశించిన మంచి ఫలితాలు పొందవచ్చని అన్నారు. చదువుతోపాటు ఆధునిక నైపుణ్యాలపై పట్టు పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ విజయ స్ఫూర్తి కార్యక్రమానికి ఆర్మూర్ డివిజన్లోని వివిధ పాఠశాలల నుండి దాదాపు 250 మంది పదవ తరగతి విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులందరికీ పరీక్షా ప్యాడ్లు పెన్నులు ఇతర పరీక్ష సామాగ్రి ని నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు శిరిసినహల్ నంబుల గిరి, బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ ఫౌండర్ డాక్టర్ షేక్ షఫీ, సెక్రటరీ మీసిమి రవీందర్, ట్రెజరర్ జువ్వి హరీష్ కుమార్, మోర్తాడ్ మండల అధ్యక్షులు నగేష్ పాల్గొన్నారు

## భీమ్గల్ మున్సిపల్‌ను మార్పు చేద్దాం

ఓటు మీరు వెయ్యండి: విజయ బాలగంగాధర్



బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 8 నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డ్ నుంచి కాంగ్రెస్ పార్టీ చైతు గుర్తు పార్టీ తరఫున కోటగిరి విజయ బాలగంగాధర్ కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీంగల్ మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపల్ గా పేరు తెస్తానని బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరుస్తానని భీంగల్ పట్టణానికి కోర్టు తీసుకొని వచ్చే క్రమంలో ముందున్నానని అభివృద్ధిలో సిసి రోడ్లు డ్రైనేజీ వాటర్ సమస్యకు కాంగ్రెస్ పార్టీ నుంచి నిధులు తీసుకొని వచ్చానని 4 వార్డులో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని నన్ను ప్రజలందరూ ఆశీర్వదించి కౌన్సిలర్ గా ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే వార్డులో ఉన్న ప్రతి సమస్యను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. 4 వ వార్డ్‌లో నెలకొన్న తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల లోపాలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే పేద, మధ్యతరగతి ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి మున్సిపాలిటీ ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడతానన్నారు. కోటగిరి విజయ బాల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ చైతు గుర్తు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పని చేస్తానని, వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. కోటగిరి విజయ బాలగంగాధర్ ఈ ఎన్నికల్లో తనకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తు పార్టీని గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు.

## సిరికొండ మండల కేంద్రంలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 8 (ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు రంగురంగుల బోనాలతో పోచమ్మ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకుడు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా నిర్వహించే బోనాల పండుగలు గ్రామ ప్రజల ఐక్యతకు, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు. రానున్న మంగళవారం ఎల్లమ్మ పండుగను కూడా బోనాలతో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. తాడిచెట్టు ఎక్కే కార్మికులను, వారి కుటుంబాలను చల్లగా చూసి రక్షించాలని, గౌడ కులస్తులందరినీ ఎల్లమ్మ దేవత కాపాడాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామంలో సుఖశాంతులు, మంచి వర్షాలు, పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ పండుగ సందర్భంగా గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని దేవత ఆశీర్వాదాలు పొందాలని, ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని గౌడ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. భక్తి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ బోనాల పండుగ సిరికొండలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు చేపూరి పెద్దరాజు, క్యాషియర్ మందాపురం రామ గౌడ్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు ఎదురు గట్ల రామస్వామి గౌడ్, అంగూర్ గణేష్ గౌడ్, రంగు రామా గౌడ్, చేపూరి రాజు, చేపూరి రాజేందర్ గౌడ్, తాళ్ల రాజా గౌడ్, చేపూరి రాజభద్ గౌడ్, చేపూరి లక్ష్మీనారాయణ గౌడ్, మొండే గౌడ్, శివ గౌడ్, రాకేష్ గౌడ్, ప్రకాష్ గౌడ్, వాల్మీకి గౌడ్, నవీన్ గౌడ్, రాజేందర్ గౌడ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు


## అబాకస్ ఛాంపియన్షిప్ మొదటి బహుమతి సాధించిన ఆరాధ్య




ధర్పల్లి :ఫిబ్రవరి /8 (ప్రజా జ్యోతి) విశ్వం ఎడ్యుటెక్ వారు ఈరోజు నిర్వహించిన హైదరాబాద్ రాష్ట్రస్థాయి అబాకస్ ఛాంపియన్షిప్ పోటీల్లో మొదటి బహుమతి సాధించిన విద్యార్థి ఆరుట్ల ఆరాధ్య ఐదవ తరగతి విద్యార్థిని, ఇకముందు జరగబోయే జాతీయ స్థాయి అబాకస్ పోటీలలో పాల్గొనడం జరుగుతుంది. విశ్వం ఎడ్యుకేట్ వారి చేతుల మీదుగా మొదటి బహుమతి ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. దీనికి సహకరించిన పాఠశాల యాజమాన్యం కల్లెడ రాజు రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు.




## బీడీ కార్యాలయాలకు సమ్మె నోటీసులు




ధర్పల్లి :ఫిబ్రవరి/08 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో బీడీ కార్ఖానాలకు సమ్మె నోటీసులు అందజేశారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు జిల్లా అధ్యక్షుడు గడ్డం మోహన్ ఆధ్వర్యంలో బుధవారం సమ్మె నోటీసులు అందజేశారు మండలంలోని దేశాయ్, చార్ బాయ్ ,టెలిఫోన్, బిడి ప్రధాన కార్యాలయాలకు వెళ్లి ఈ నోటీసులు ఇచ్చారు. ఈనెల 12న జరగబోయే దేశవ్యాప్తంగా సమ్మెకు యాజమాన్యాలు సహకరించాలి కార్మికులు ఐక్యంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గడ్కోల్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద సీసీరోడ్డు, డ్రైనేజీల పనులకు శ్రీకారం



నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 8 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో ఆదివారం రూలర్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సంద్ర లతా శంకర్, ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేస్తూ మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపడుతున్న ఈ పనులు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలవనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు పాప గంగారెడ్డి, తలారి హేమంత్, భూక్య గంగాధర్, అఖిల్ వెల్మ, భానుచందర్, కలిగోట నర్సారెడ్డి, జెసి బాలయ్య, సామ రమేష్ రెడ్డి, లింగంపల్లి పోచయ్య, తలారి విజయ, మేకల సుమన్‌లతో పాటు నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెద్ద వాల్గోట్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణానికి ఘనంగా భూమి పూజ



నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 8 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలంలోని పెద్ద వాల్గోట్ గ్రామంలో గౌడ గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ మాత నూతన ఆలయ నిర్మాణానికి ఆదివారం భక్తిశ్రద్ధలతో భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో ఉట్టిపడగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, ఉప సర్పంచ్ రాములు పాల్గొని ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తవ్వాలని ఆకాంక్షించారు. గౌడ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, రేణుక ఎల్లమ్మ మాత ఆలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడమే కాకుండా, సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడే కేంద్రంగా నిలవనున్నదని తెలిపారు. మండల గౌడ యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, యువత అంతా ఆలయ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు. రేణుక ఎల్లమ్మ మాత ఆశీర్వాదాలతో గ్రామంలో సుఖశాంతులు, అభివృద్ధి నెలకొనాలని భక్తులు ఆకాంక్షించారు.

# వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

– 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కమల్ దుర్గమ్మ భీమయ్య




**జహీరాబాద్, ఫిబ్రవరి 08( ప్రజా జ్యోతి న్యూస్)** మున్సిపల్ పట్టణ పరిధిలో 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కమల్ దుర్గమ్మ భీమయ్య కడప కడపకు ప్రచారంతో ప్రజలను ఆప్యాయంగా అతుక్కుంటూ తమ ఓటు హస్తం గుర్తుకు వేయాలని అన్నారు. 8 వ వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీని బలపరచాలని కాంగ్రెస్ అభ్యర్థి కమల్ దుర్గమ్మ భీమయ్య ను ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలో 8వ వార్డు కమల్ దుర్గమ్మ విస్తృతంగా పర్యటించారు. గడప గడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ, హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వ హించారు. ఈ సభ్యునిర్భంగా దుర్గమ్మ మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ముఖ్యంగా 8వ వార్డు సమస్యల పట్ల గత పాలకులు నిర్లక్ష్యం వహించారని మండి పడ్డారు. వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకా లను ప్రజలకు వివరిస్తూ, అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యమని స్పష్టిం చేశారు. వార్డు ప్రజలు ఆశీర్వాదంతో గెలిపిస్తే 8వ వార్డు ఒక మోడల్ గా తీర్చు దిద్దుతానని అన్నారు. ప్రజలకి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని హస్తం గుర్తుకు ఓటు వేయాలని వీధి వీధికి మారుమోగించారు.

## 24 వ వార్డు బిజెపి
# అభ్యర్థి కమల్ పద్మక్కను గెలిపిద్దాం



**జహీరాబాద్, ఫిబ్రవరి 08( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ 24వ వార్డులో బిజెపి అభ్యర్థి పద్మక్క గడప గడపకు మద్దతుగా ఎన్నికల ప్రచారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రజలను అప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికలలో పాలెంకార్ పద్మ, బిజెపి అభ్యర్థులు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నేతృత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కరపత్రాలు మున్సిపాలిటీ పరిధిలోని ఇంటింటికి విస్తృతంగా ప్రచారం చేసీ ఓటర్లను వారి యొక్క అమూల్యమైన ఓటు బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి గడప నుంచి కాలనీవాసులు మన ఓటు పద్మ బిజెపికి వేయాలని అరుపుల కేకులతో మారు మోగించారు. నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బిజెపి నిదానాలతో ముందుకు సాగారు.

## మున్సిపల్ ఎన్నికల
# ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

– తూప్రాన్ మున్సిపల్ పై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం
– మనోహరాబాద్ బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పుర మహేష్



**మనోహరాబాద్, ఫిబ్రవరి 08 ( ప్రజా జ్యోతి)** తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల్లో మనోహరాబాద్ మండల బి ఆర్ ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బి ఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పురం మహేష్, అల్లాపూర్ బి.ఆర్.ఎస్ నాయకుడు నాగరాజు గెలుపు కోసం కృషి చేస్తున్నట్లు పురబ్ మహేష్ తెలిపారు. తూప్రాన్ మున్సిపల్ పీఠం బి ఆర్ ఎస్ పార్టీ గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

– 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎండి ముస్తఫా



**జహీరాబాద్, ఫిబ్రవరి 08( ప్రజా జ్యోతి న్యూస్ )** మున్సిపల్ పట్టణ పరిధిలోని వార్డ్ నెంబర్ 25 గల కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ ముస్తఫా ప్రతి ఇంటి ఇంటింటికి భార్య అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి టిఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకోవడం తప్ప అభివృద్ధి నోచుకోవడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఆదివారం జహీరాబాద్ మున్సిపాలిటీ 25 వార్డులో ప్రచారంలో మాట్లాడుతూ పేద ప్రజలకు మేలు చేసేది కాంగ్రెస్ అని పార్టీకి అతీతం కాకుండా ప్రతి పేదవాడికి గుర్తించి ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించింది అన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చింది కాంగ్రెస్, మహిళలకు యజమానురాలుగా ఎత్తి దిద్దడమే సంవత్సరాలలో అభివృద్ధి కానీ రెండేళ్ల అభివృద్ధి చేసింది కాంగ్రెస్ సామాజిక వర్గానికి మెయిల్ చేయడమే లక్ష్యంగా ఎంచుకుందన్నారు. అధికారంలో ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కౌన్సిలర్ 25 వ వార్డు అభ్యర్థి మహమ్మద్ ముస్తఫా ని గెలిపించమని కోరారు. కాలనీవాసుల సమస్య పరిష్కరిస్తూ పథకాలు అందించే విధంగా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అభ్యర్థి ముస్తాబాద్ గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# హరీష్ రావు కృషి ఫలితమే సాగునీరు



**చిన్నకోడూరు, ఫిబ్రవరి08,(ప్రజా జ్యోతి):–** ఎల్లాయిపల్లి గ్రామ రైతుల పంటపొలాలకు సాగునీరు అందడం మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావుల కృషి ఫలితమే అంటూ ఎల్లాయిపల్లి రైతులు కొనియాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్,హరీష్ రావుల నాయకత్వంలో చేపట్టిన ప్రాజెక్టుల వల్ల తమ పొలాలకు గోదావరి నీళ్లు వచ్చాయని ఆనందం వ్యక్తం చేస్తూ వారి ఫ్లెక్సికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రామంచ రమేష్ మాట్లాడుతూ అంతగిరి, రంగనాయక సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంతో ఇక్కడి ప్రాంత రైతులకు సాగునీరు అందటంతో పంటలు సస్యశ్యామలంగా మారాయని, రైతుల జీవితాల్లో మార్పు వచ్చిందన్నారు. రైతుల పక్షాన నిలబడే పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజు,మాజీ ఉపసర్పంచ్ మహేందర్ రెడ్డి,యాదవ సంఘం సొసైటీ చైర్మన్ పలుమారు రాజు, భాస్కర్, ప్రభాకర్, పరశురాములు, శ్రీనివాస్, దేవయ్య, కొమురయ్య, ప్రశాంత్ తదితరులున్నారు.

## కోర్టు ఆదేశాలకే దిక్కులేదా?
# రియల్టర్ల కోరల్లో 'హన్మయ్య' భూమి!






- నిబంధనలు గాలికొదిలేసిన రెవెన్యూ అధికారులు
- హైకోర్టు 'స్టేటస్ కో' ఉత్తర్వులకూ విలువేది?
- 26 ఎకరాల పట్టా భూమిపై కబ్జాదారుల కన్ను
- న్యాయం కోసం బాధితుడి పోరాటం

**నర్సాపూర్, ఫిబ్రవరి 08 (ప్రజాజ్యోతి)** చట్టాన్ని రక్షించాల్సిన అధికారులే భక్షకులుగా మారితే, సామాన్యుడికి దిక్కెవరు? మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలో సాగుతున్న భూ దందా చూస్తుంటే ఇదే ప్రశ్న ఉదయిస్తోంది. కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ, రెవెన్యూ అధికారుల అండతో రియల్ వ్యాపారులు పట్టా భూములను కాజేస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది.

**అక్రమాలకు అండగా 'అధికారం'**

తిమ్మాపూర్ తుక్యా తాండాకు చెందిన హన్మయ్య నాయక్‌కు సర్వే నంబర్లు 284, 285/2, 266, 267/306 లలో 26 ఎకరాల 37 గుంటల పట్టా భూమి ఉంది. అయితే, ఈ భూమిపై కన్నేసిన కొందరు రియల్ వ్యాపారులు అప్పటి తహసీల్దార్ శ్రీనివాస చారితో కుమ్మక్కయ్యారని బాధితుడు ఆరోపిస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి, తప్పుడు రికార్డులు సృష్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేయడం వెనుక భారీ స్థాయిలో చేతులు మారినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి.

**కోర్టు ఉత్తర్వులు బేఖాతార్!**

తన భూమిని కాపాడుకునేందుకు హన్మయ్య నాయక్ గౌరవ హైకోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం ఆ భూమిపై 'స్టేటస్ కో' (యథాతథ స్థితి) ఉత్తర్వులు జారీ చేసింది. అంటే కోర్టు తదుపరి తీర్పు ఇచ్చే వరకు ఆ భూమిలో ఎలాంటి మార్పులు చేయకూడదు. కానీ, రియల్టర్లు మాత్రం ఈ ఆదేశాలను లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో పనులు సాగిస్తుండటం గమనార్హం. అధికారులు కూడా కళ్లున్నా కబోదుల్లా వ్యవహరిస్తూ కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించేనా?**

"తప్పుడు పత్రాలు సృష్టించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.. నా భూమి నాకు దక్కేలా చూడాలి" అని హన్మయ్య నాయక్ విలేకరుల సాక్షిగా ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తున్న రియల్టర్లపై, వారికి సహకరిస్తున్న రెవెన్యూ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత పోలీసు అధికారులపై ఉంది.

## బస్సులో ఒరిజినల్
# సర్టిఫికెట్లు మర్చిపోయిన యువతి

– ఆచూకీ తెలిపిన వారికి 5 వేల నగదు బహుమతి – సంగారెడ్డి – మెదక్ రూట్ బస్సులో ఘటన






**నర్సాపూర్/హత్నూర (ప్రజాజ్యోతి)** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పల్పనూరు గ్రామానికి చెందిన ఓ యువతి తన ఉజ్వల భవిష్యత్తుకు ఆధారమైన ఒరిజినల్ సర్టిఫికెట్లను బస్సులో మర్చిపోయి ప్రస్తుతం ఆందోళనలో ఉంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. పల్పనూరుకు చెందిన జుర్ల రాణి ఈనెల 5వ తేదీన సంగారెడ్డి నుంచి ఎమ్మెన్నార్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. తన వద్ద ఉన్న పదవ తరగతి షార్ట్ మరియు లాంగ్ మెమోలు, అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరం షార్ట్ మరియు లాంగ్ మెమోలను బస్సులోని ప్రయాణికుల డ్యాష్ బోర్డులో ఉంచారు. ఎమ్మెన్నార్ క్రాస్ రోడ్ రాగానే హడావిడిగా దిగే క్రమంలో ఆ సర్టిఫికెట్ల ఫైలును అక్కడే మర్చిపోయారు.

**రూ. 5,000 నగదు బహుమతి**

గత మూడు రోజులుగా బస్సు డిపోల వద్ద, తెలిసిన వారి వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో బాధితురాలు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒకవేళ ఎవరికైనా ఈ ఒరిజినల్ సర్టిఫికెట్లు లభిస్తే, మానవత్వంతో వెంటనే 88975 70338, 8074044314 ఈ నంబర్లకు సమాచారం అందించాలని ఆమె కోరారు. ఆచూకీ తెలిపిన వారికి కృతజ్ఞతగా 5,000 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు.

## ఏడుపాయల వనదుర్గమ్మ దర్శన
# భాగ్యంతో సామాన్య భక్తుడు పునీతులు కావాలి

– జాతరలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని ఏడుపాయల జాతరలో ముమ్మర ఏర్పాట్లు
– పనుల ప్రగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**మెదక్ (ప్రజాజ్యోతి) 08 ఫిబ్రవరి :**తెలంగాణ లో రెండవ అతి పెద్ద పుణ్యక్షేత్ర మైన ఏడుపాయల వనదుర్గామాత మహాశివరాత్రి పర్వదినానికి ఏర్పాట్లు అదిరేలా ఉ ంటాయని యుద్ధ ప్రాతిపదికన సామాన్య భక్తుల సౌకర్యార్థం వివిధ శాఖల ద్వారా చేపడుతున్న ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో ఏడుపాయల జాతర ఏర్పాట్లు, పనుల ప్రగతిని, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు.ఆలయ పరిసర ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు,త్రాగునీటి సౌకర్యార్థం ఇంట్రా గ్రిడ్ సంపు , భక్తులు స్థానాలు ఆచరించే దగ్గర, బార్కేడింగ్ , తాత్కాలిక మరుగుదొడ్లు సౌకర్యాలను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతర సమయం దగ్గర పడుతున్నందున పనుల్లో వేగం పెంచి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని . ఫిబ్రవరి 15 మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఏడుపాయలలో జరిగే అతి పెద్దజాతరకు లక్షలాది మంది భక్తులు తరలి రానున్నందున అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు జాతరలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని, పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి చెత్తా చెదారం తరలించేందుకు గ్రామ పంచాయతీ వాహనాలను ఉపయోగించుకోవాలన్నారు. త్రాగునీటికి సంబంధించి నల్లా/ట్యాప్ బిగించి ట్రయల్ రన్ నిర్వహించి సిద్ధంగా ఉంచాలన్నారు. జాతర పరిసర ప్రాంతాలతో పాటు నదీపరీవాహక ప్రాంతాల ఇరుపక్కల ఎస్ఈడీ విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.జాతర గడువు సమీపిస్తున్న తరుణంలో ఆయా శాఖల ద్వారా చేపడుతున్న సౌకర్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని సకల సౌకర్యాలతో ప్రతి సామాన్య భక్తుడు వనదుర్గ అమ్మవారి దర్శన భాగ్యంతో పునీతులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, రోడ్ల భవనాల శాఖ ఈ.ఈ వేణు, ఇంట్రా గ్రిడ్ నాగభూషణం, మిషన్ భగీరథ ఈ.ఈ సంపత్ కుమార్, పంచాయతీరాజ్, ఈ. ఈ నరసింహా చారి, సంబంధిత ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**– జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 08(ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ అండ్ జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సూపర్వైజర్లు, అసిస్టెంట్లకు ఆదేశాలు ఇప్పటికే మున్సిపాలిటీలకు పంపించామని, వారికి శిక్షణ కార్యక్రమం ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు వికారాబాద్ ఐ డి ఓ సి లో నిర్వహించనున్నట్లు తెలిపారు. సంబంధిత సిబ్బంది సమయానికి హాజరుకావాలని సూచించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు, పారదర్శకత కోసం అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ తగిన చర్యలు తీసుకున్నామని, ప్రజలు ఎన్నికల ప్రక్రియలో సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు కృతజ్ఞతలు

**– మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్**





**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 08.(ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ ఒకటవ వార్డు పెద్ద తోకట్టలోని జై రాం వ్యాయమశాల భవనం నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ రూ.20 లక్షల నిధులు కేటాయించినందుకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఆదివారం జై రాం వ్యాయమశాల నూతన భవనం నిర్మాణానికి సంబంధించి పనులు ప్రారంభించేందుకు కాంట్రాక్టర్‌తో కలిసి జంపన ప్రతాప్, వ్యాయమశాల సభ్యుల ఆధ్వర్యంలో కొలతలు చేపట్టారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... తన రాజకీయ జీవితం ఈ జై రాం వ్యాయమశాల నుంచే ప్రారంభమైందని, వ్యాయమశాలకు శాశ్వత భవనం నిర్మించాలన్న తన చిరకాల కోరిక ఇప్పుడు నెరవేరుతుండడం ఆనందంగా ఉందన్నారు.గత ఎన్నికల సమయంలో తన సమక్షంలోనే ఎమ్మెల్యే శ్రీ గణేష్ వ్యాయమశాల భవనం నిర్మాణానికి హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకున్నందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయమశాల అధ్యక్షులు బచ్చన్ రాజు యాదవ్, పోత రాజు సాయి, గిరి గౌడ్, దామోదర్ గౌడ్, ప్రదీప్ రెడ్డి, గౌతమ్, తేజ, పప్పు, వర ప్రసాద్, సందీప్, సాయిబాబా యాదవ్, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకుడిగా కాదు... సేవకుడిగా పని చేస్తా

- వార్డు అభివృద్ధే ధ్యేయం
- 14వ వార్డు బీజేపీ పార్టీ అభ్యర్థి కొజ్జెంకి దుర్గ ప్రసాద్



**చేవెళ్ల ఫిబ్రవరి 08 (ప్రజా జ్యోతి):** వార్డు ప్రజలు గెలిపిస్తే పాలకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తానని బీజెపి పార్టీ 14 వ వార్డు అభ్యర్థి కొజ్జంకి దుర్గ ప్రసాద్ అన్నారు. ఆదివారం బీజేపీ నేతలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వినూత్నమైన కమలం పువ్వు గుర్తును ముగ్గుతో వేసి ఆకర్షణీయంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి పార్టీతోనే మున్సిపల్ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. బిజెపి పాలన దేశానికి రక్ష అని అన్నారు. కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాల పాలనలో చేవెళ్ల అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిందన్నారు. తమను గెలిపిస్తే వార్డులో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి సదుపాయం, మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపడతానని హామీ ఇచ్చారు. పేదల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ప్రజలకు ఏ కష్టమొచ్చిన వెన్నంటి ఉంటానని ఓటర్లకు భరోసా ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తానన్నారు. మీలో ఒకడిగా భావించి నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని దుర్గాప్రసాద్ తెలిపారు.

## యెన్కెపల్లి 9వ వార్డ్‌లో ముదిగొండ ప్రభాకర్ యాదవ్ గెలుపు ఖాయం

**బీజేపీ యువ నాయకుడు పోతుల మహిపాల్ యాదవ్ ధీమా**



**మొయినాబాద్ ఫిబ్రవరి 08( ప్రజా జ్యోతి) :** యెన్కెపల్లి గ్రామం 9వ వార్డ్ కౌన్సిలర్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ముదిగొండ ప్రభాకర్ యాదవ్ గెలుపు ఖాయమని బీజేపీ యువ నాయకుడు పోతుల మహిపాల్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, వార్డులో ప్రభాకర్ యాదవ్‌కు ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తోందని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించే నాయకుడిగా ప్రభాకర్ యాదవ్‌కు మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే వ్యక్తిగా ఆయనపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో యెన్కెపల్లి 9వ వార్డ్ ప్రజలు బీజేపీకి మద్దతు తెలుపుతూ ముదిగొండ ప్రభాకర్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించనున్నారని పోతుల మహిపాల్ యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# కేసులు ఎన్ని పెట్టిన భయపడేది లేదు

- 6 గ్యారంటీలతో ప్రజలను మోసగించిన కాంగ్రెస్ - ముఖ్యమంత్రి పై విమర్శలు
- తాండూర్ ప్రజలు మరోసారి మోసపోవద్దు - మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి
- తాండూర్ రోడ్ షోలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**తాండూరు ఫిబ్రవరి 8 ప్రజాజ్యోతి :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, వంటి సంక్షేమ పథకాల ముసుగులో ప్రజలను మోసం చేయడం కాకుండా బి ఆర్ ఎస్ ను ఇరుకున పెట్టేందుకు కేసులు పెట్టే ప్రయత్నం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర సర్కార్ను విమర్శించారు. ఆదివారం రోజు తాండూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నిర్వహించిన రోడ్ షో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పాలన కంటే బిఆర్ఎస్ పార్టీ ని ఇరుక్కున పెట్టే ప్రయత్నంలోనే ఉన్నారని విమర్శించారు. ఏ బహిరంగకు వెళ్లిన ప్రజలకు నాలుగు మంచి మాటలు చెప్పాల్సింది పోయి ప్రతిపక్షాలను విమర్శించడం బూతులు మాట్లాడడం తప్ప ఏ హామీలు ఇవ్వలేదని చెప్పారు. గడిచిన రెండేళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను తిట్టడం తప్ప చేసిందే ఏమి లేదని విమర్శించారు.

రాష్ట్రంలో అభివృద్ధి కంటే వందల కోట్ల రూపాయలు ఎలా సంపాదించాలో ఆలోచించడమే రేవంత్ రెడ్డి పని అని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాకుంటే కాంగ్రెస్ పార్టీ మరో మూడు సంవత్స రాల దాకా దొరకదని చెప్పారు.ఈ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్,రాజు గౌడ్, శ్రీనివాస్ చారి, తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి







సిరికొండ మధుసూదనాచారి

**వికారాబాద్, ప్రతినిధి ఫిబ్రవరి 08(ప్రజా జ్యోతి) :** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కలిసి మంగళవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గరీబ్ నగర్, ఇంద్ర నగర్ (29, 30 వార్డులు), శివరాం నగర్ కాలనీ (31, 32 వార్డులు)లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచార సభల్లో వారు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం, అభివృద్ధి నిలిచిపోవడం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.స్థానిక కాంగ్రెస్ నేతల బెదిరింపులకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, గులాబీ కండువా ప్రజలదేనని ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మోసానికి ఈ ఎన్నికలే సరైన సమాధానమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు స్నేహ, సులోచన, కిషోర్, స్వరూప (29, 30, 31, 32 వార్డులు)లను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## ఎన్ని ఎత్తుగడలు వేసినా నీరజ బాల్ రెడ్డి రెడ్డి విజయం ఖాయం

- ఇంటింటి ప్రచారానికి వరదల తరలివచ్చిన ప్రజలు
- మనోహర్ రెడ్డి అన్న సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తా
- 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి
- కౌన్సిలర్‌గా గెలిపించండి వాడును అన్ని విధాల అభివృద్ధి చేస్తా
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూరు ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి :** తాండూర్ పురపాలక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజు 12వ వార్డులో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యన మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మహిళలు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డికి మద్దతుగా భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డు ప్రజలందరూ కూడా అభివృద్ధి కోసం ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ 12 వ వార్డు అభ్యర్థిగా పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డిని మీ ముందుకు తీసుకు వచ్చామని చెప్పారు. వార్డును అన్ని విధాల అభివృద్ధి చేయడం కోసం ఎన్ని నిధులైన తీసుకు వచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. గతంలో ఏమాత్రం అభివృద్ధి చెందని 12వ వార్డును తాను ముందుండి ప్రజలకు ఇబ్బంది కలగని విధంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వారి స్వార్థం కోసం ఎన్ని కుళ్ళు కుతంత్రాల మాటలు చెప్పిన నమ్మొద్దని గుర్తు చేశారు. సాధ్యం కానీ హామీలు చెప్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలిరెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## గ్రీన్ సిటీలో కాంగ్రెస్ అభ్యర్థి విస్తృత ప్రచారం





- మద్దతు ప్రకటించిన స్వతంత్ర అభ్యర్థి శ్రీనివాస్
- వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తా
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారా సింగ్

**తాండూరు ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి :** తాండూరు పట్టణ శివారులోని గ్రీన్ సిటీ 13 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జాదవ్ రాములు కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తాండూర్ పట్టణ శివారులో ఉన్న గ్రీన్ సిటీని అన్ని విధాల అభివృద్ధి చేసేం దుకు ఎన్ని నిధులనైనా తీసుకురావడానికి వెనుకటి ప్రసక్తే లేదని చెప్పారు. అదేవిధంగా ఇప్పటివరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీనివాస్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ అభ్యర్థి జాదవ్ రాములు కు మద్దతుగా నిలిచారని చెప్పారు. ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందితే ఎన్నడు లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతాయని చెప్పారు. ఇతర పార్టీలు వారి స్వార్థం కోసం చెప్పిన మాయ మాటలు నమ్మొద్దని ఓటర్లకు గుర్తు చేశారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు పట్టణాన్ని ఒక ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం అని చెప్పారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో 36 వార్డులకు సంబంధించిన అభ్యర్థులందరికీ మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్‌కు ఆన్‌లైన్ దరఖాస్తులు

- 9 నుంచి స్వీకరణ
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి 08 (ప్రజా జ్యోతి):** జిల్లాలో 2026--28 కాలానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28తో ముగియనున్న నేపథ్యంలో అర్హులైన జర్నలిస్టులకు కొత్త కార్డులు జారీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి పంపించాలని సూచించారు. యాజమాన్యాల ద్వారా పంపబడిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్‌సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఈ నెల 9 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్

**కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్**



**యాలాల్ ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి :** యాలాల మండలంలో కాంగ్రెస్ పార్టీ కి భారీ షాక్ యాలాల మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ తన అనుచరులు యువకులు పెద్ద ఎత్తున మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్, సిద్రాల శ్రీనివాస్ కు పార్టీ కండువా కప్పి కేటీర్ పార్టీ లోకి ఆహ్వానించాడు.ఈ సందర్భంగా కేటీర్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సిద్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ స్వంత గూటికి రావడం సంతోషంగా ఉందని పార్టీ కేటీర్ నాయకత్వంపై నమ్మకంతో పార్టీలో చేరుచున్నట్లు తెలిపాడు. మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి నాయకుల కార్యకర్తలతో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపాడు.ఇదిలా ఉంటే గత కొంత కాలంగా అధికార పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్న సిద్రాల శ్రీనివాస్ ఈ రోజు బీ.ఆర్.ఎస్. పార్టీలో చేరినాడు. మండలంలో మంచి పట్టు ఉన్న నాయకుడిని కోల్పోవడం అధికార పార్టీకి తీవ్ర నష్టం. ఈ కార్యక్రమంలో యాదవ్ సహకార సంఘం వైస్ చైర్మన్ వడ్డె రాములు,మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్, మల్లారెడ్డి, బసిరెడ్డి చెన్నారం శివకుమార్ మంత్రి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయిన పల్లి 119 డివిజన్‌లో సీసీ కెమెరాలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై చర్చ



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 08.(ప్రజా44జ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలోని ఎల్బీ నగర్ కాలనీ అభివృద్ధిపై ఆదివారం ఎల్బీనగర్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాలనీలో భద్రతను మరింత పటిష్టం చేసేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు, అలాగే ప్రజలకు అవసరమైన నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, త్వరలోనే కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను కూడా అతి త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ కమిటీ అధ్యక్షులు లూయిస్, నిరంజన్ వాసు తో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి యాదగిరి సునీల్ రావు విస్తృత ప్రచారం

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 8( ప్రజాజ్యోతి)
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 42వ డివిజన్ నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ఓటర్లను కలుస్తూ బీజేపీని గెలిపించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కరీంనగర్ నగర అభివృద్ధికి అవసరమైన నిధులు ఇతర పార్టీలకు తీసుకువచ్చే సామర్థ్యం లేదని, మున్సిపల్ ఎన్నికల్లో



బీజేపీకి మేయర్ పీఠం అప్పగిస్తే కేంద్రం నుంచి వరదలా నిధులు వచ్చి నగరం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల వంటి మౌలిక వసతుల అభివృద్ధి అంశాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లారు. నేడు కరీంనగర్ నగరం అభివృద్ధి దిశగా సాగుతుందంటే అందుకు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వమే కారణమని పేర్కొన్నారు. ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తున్నదని, బీజేపీ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని యాదగిరి సునీల్ రావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ యూత్ క్లబ్ సభ్యులు, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నగర అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్
### 22వ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 8( ప్రజాజ్యోతి)
కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్లో అభివృద్ధి చేయుటలో విఫలమయ్యాయని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు.నగరపాలక సంస్థ ఎన్నికల సందర్భంగా ఆదివారం రోజున 22 డివిజన్లోని విద్యానగర్లో గల గ్రేటర్ రెడ్డి సంక్షేమ సంఘం వాసులతో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం





కార్యక్రమంలో వారు పాల్గొని సంఘ సభ్యులు డివిజన్ వాసులనుదేశించి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పటేల్ సుధీర్ రెడ్డి కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాగర శాఖ అధ్యక్షులు చల్లా హరిశంకర్ , గ్రేటర్ రెడ్డి సంక్షేమ సంఘం బాధ్యులు డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి చలి బోనాలు


గంభీరావుపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)
గంభీరావుపేట మండలం కేంద్రంతోపాటు ముస్తఫా నగర్ గ్రామంలో ఆదివారం రోజున గ్రామదేవత పోచమ్మ తల్లి చలి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిగే ఈ వేడుకను గ్రామస్తులు అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు చలి బోనాలు సిద్ధం చేసి, గ్రామ వీధుల



గుండా శోభాయాత్రగా పోచమ్మ తల్లి ఆలయానికి తీసుకెళ్లారు. అనంతరం పోచమ్మ తల్లికి నైవేద్యంగా బోనాలు సమర్పించి, తమ కుటుంబాల శ్రేయస్సు, ఆరోగ్యం, మంచి వర్షాలు కురవాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ బోనాల వేడుకలో మహిళలు, పిల్లలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లి కి బోనాల సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్, వార్డు సభ్యులు ఏగదండి అర్జున్, చెరుపల్లి సాగర్,మాజీ వార్డు సభ్యులు బండ రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గంగపుత్ర నూతన కార్యవర్గం ఎన్నిక

కొనరావుపేట: ఫిబ్రవరి.08(ప్రజా జ్యోతి)
కోనరావుపేట మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఇందులో అధ్యక్షులుగా కూర బాబు,ఉపాధ్యక్షులు మూడారి నర్సయ్యా,కోశాధికారి కొమ్మ కాశిరాజం లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘ అభివృద్ధి సామాజిక ఐక్యత యువతకు ప్రోత్సాహం సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి లక్ష్యాలతో నూతన కార్యవర్గం పనిచేస్తుందని తెలిపారు



సంఘం ద్వారా మత్స్యకారుల సమస్యల పరిష్కారం ప్రభుత్వ పథకాల సద్వినియోగం ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు పేర్కొన్నారు

# బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదు

- చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవు
- రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి8 (ప్రజాజ్యోతి)
ఓటమి భయంతోనే కొందరు పనికిమాలిన వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి జగన్ రెడ్డి అనుచరులను బెదిరింపులకు గురి చేస్తున్నారని, అటువంటి బెదిరింపులకు ఎవ్వరూ భయపడవద్దని కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.ఆదివారం కరీంనగర్ నగరంలోని 16వ డివిజన్ మల్కాపూర్–లక్ష్మీపూర్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కాంతాల జగన్ రెడ్డికి మద్దతుగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావుతో కలిసి పాల్గొని ప్రసంగించారు.ఓడిపోతామనే భయంతోనే జగన్ రెడ్డి అనుచరులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని మంత్రి ఆరోపించారు. ఈ





విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లామని, వారు తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి రికార్డు సృష్టించిందని మంత్రి గుర్తు చేశారు. రైతులకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చే ప్రభుత్వమని, ప్రజల క్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యం వెలిచాల రాజేందర్ రావు అసెంబ్లీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ, కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని తెలిపారు. తమ నేతృత్వంలో ప్రజలకు కావాల్సిన ప్రతి పనిని చేసి పెడతామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న బృహత్తర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గమనించాలని సూచించారు. భారీగా తరలివచ్చిన ప్రజలుకంటే ముందు అభ్యర్థి ఇంటి ముందు జరిగిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు చేదోడువాదోడుగా నిలుస్తున్న కాంతాల జగన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్నర్ మీటింగ్‌కు డివిజన్ ప్రజలు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కాంతాల జగన్ రెడ్డి, బొమ్మ ఈశ్వర్ గౌడ్, కోటోజు శ్రీనివాసు తదితర నాయకులు పాల్గొన్నారు.

## చొప్పదండి మున్సిపాలిటీని బీజేపీ కి అప్పగించండి.... అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

### కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

చొప్పదండి, ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మున్సిపాలిటీని బిజెపికి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తానని కేంద్ర హోంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం లో భాగంగా ఆదివారం ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ముఖ్య అతిధి గా హాజరయ్యారు. మున్సిపాలిటీ ను బీజేపీ కి అప్పగిస్తే కేంద్రం నిధులతో స్మార్ట్ చొప్పదండి గా మారుస్తానని హామీ ఇచ్చారు. పదేళ్లు అధికారం లో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏమి అబివృద్ధి చేయలేదని , అలాగే 2 ఏళ్లుగా అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా అబివృద్ధికి దూరంగా ఉందని విమర్శించారు.బిజెపీని గెలిపిస్తే తోగురు మామిడికుంట ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జినీ తనే స్వయంగా తన నిధులతో నిర్మిస్తానని అన్నారు. అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లను, డ్రైనేజీలను పూర్తిచేస్తామని , మినీ ట్యాంక్ బండ్, ప్రభుత్వ స్థలం లో క్రీడాబివృద్ధికి స్టేడియం నిర్మిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ సురభి నవీన్ రావు, మాజీ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, మండల అధ్యక్షులు మొగిలి మహేష్, సీనియర్ నాయకులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, గొల్ల గట్టయ్య, తోట కోటేష్,బిజెపి పార్టీ అభ్యర్థులు పెంచికుల రమాదేవి , చేపూరి హేమ, చిల్ల అర్చన,వడ్లూరి సుధాకర్,పెద్దెలి గీతాంజలి, సార్ల కనకయ్య, గుండేటి అనుదీపిక, రాజన్నల రాజు, దుంప వెంకటేష్, గుర్రం చంద్ర శేఖర్ రెడ్డి,అనుకరి సాయి కృష్ణ , బత్తిని కవిత, జిట్టా మంగ, సంగ లహరిక , నరేష్, కుమార్, శ్రీనివాస్, శివ, కళ్యాణ్ ,రామకృష్ణ ,మల్లేష్, సమర్ ,మహేష్ వేణు వార్డ్ కి చెందిన ఇన్చార్జులు పాల్గొన్నారు.





## మాజీ మంత్రిపార్టీ రాజం 87వ జయంతి వేడుకలు

గంభీరావుపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)
గంభీరావుపేట మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పాటీ రాజం 87వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్లు గారి నర్సాగౌడ్



మాట్లాడుతూ, పాటీ రాజం మాజీ విద్యా శాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల గుండెచప్పుడు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గవర్నమెంట్ హాస్పిటల్ ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది అని, ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రసన్న సాయి ప్రణీత ప్రేమ్ కుమార్ జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం వార్డ్ మెంబర్ రెడ్డి మల్ల రాజనర్సు కూర సురేష్ మల్యాల రాజ్వీర్ దోసల ఉపేంద్ర దోసల విజయ్ కుమార్ దోసల రామచంద్రం తోలేటి సుదర్శన్ దోసల ప్రేమ్ కుమార్ గొల్ల నిశాంత్ షెరిపల్లి భానుచందర్ శేరి పెల్లి బాలకిషన్ పాటీ నితిన్ కుమార్ మద్దెల బాలరాజు చంద్రయ్య పాటి కైలాసవ్వ షేర్ పెల్లి ఈరబాయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిర్రం శిరీష ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

### వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
### 26వ వార్డులో కాంగ్రెస్ గడపగడపకు ప్రచారం

వేములవాడ, ఫిబ్రవరి 8 (ప్రజాజ్యోతి):
వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్ 26వ వార్డులో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ప్రచారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సిర్రం శిరీష ప్రసాద్‌కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పార్టీలకు





అతీతంగా ఎల్ఓసీలు ఇచ్చి ప్రాణాలు కాపాడామని తెలిపారు. అలాగే పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేశామని అన్నారు.రాజన్న ఆలయాన్ని రూ.150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, సాయిరక్ష జంక్షన్ నుంచి మల్లారం రోడ్ జంక్షన్ వరకు రూ.97 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. తాను ఎమ్మెల్యేగా వచ్చిన రెండు సంవత్సరాల కాలం నుంచి మంచికి–చెడుకి ప్రజల బిడ్డగా మీ వెంటనే ఉంటున్నానని, ప్రజల కష్టాలే తన కష్టాలుగా భావిస్తున్నానని చెప్పారు.ఇంతకు ముందు ప్రజలు గెలిపించిన నాయకులు వేరే దేశాల్లో ఉండి పాలన చేశారని విమర్శించిన ఆయన, తాను మాత్రం వారంలో ఏడు రోజులు ప్రజలతోనే ఉంటూ సేవ చేస్తున్నానని అన్నారు. తాను నిలిపిన అభ్యర్థి సిర్రం శిరీష ప్రసాద్‌ను గెలిపిస్తే, ఏ పని ఉన్నా నేరుగా తన ఇంటికే రావచ్చని, తన ఇంటి తలుపులు 24 గంటలు ప్రజాసేవ కోసం తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్, నామాల లక్ష్మిరాజం, ముప్పిడి శ్రీనివాస్, పొంచెట్టి శంకర్, ముప్పిడి శ్రీధర్, నామాల పోచెట్టి, బండ శ్రీనివాస్, బొడ్డు రాములు, వెలిచాల మల్లేశం, వంగల మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అలాగే 26వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చేనేత కుటుంబానికి ఆలయ ఫౌండేషన్ భరోసా

వీణవంక, ఫిబ్రవరి 8,( ప్రజాజ్యోతి )
ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వాల్బాపూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు వేముల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్య కారణంగా మృతిచెందగా, ఆయన కుటుంబానికి, ఆలయ ఫౌండేషన్ తరఫున రూ.10,000 విలువైన చెక్కును అందజేశారు.గత పదేళ్లుగా ఉమ్మడి



కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలలో ఆలయ ఫౌండేషన్ విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. తలసీమియా బాధిత చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, వికలాంగుల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి జైపూర్ ఫుట్ అమరిక, అలాగే ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ వంటి సేవలు అందిస్తోంది.మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ కూడా స్వగ్రామంపై మమకారం చూపుతూ సేవా కార్యక్రమాలకు మార్గనిర్దేశం చేస్తున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ కి ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్, అందె కుమార్, నామని విజేందర్, నామని అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## 40 ఏళ్ల సుదీర్ఘ సేవలతో గ్రామీణ ప్రజల" జీవన రక్షకుడు".

- డాక్టర్ సత్యనారాయణ స్వామి
- గ్రామీణానికి ప్రాణం పోసిన సామాజిక వైద్యుడు

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 8 (ప్రజా జ్యోతి)
గ్రామీణ ప్రజల ఆరోగ్యమే తన లక్ష్యంగా సేవే తన జీవితంగా మలుచుకున్న వైద్యుడు డాక్టర్ సత్యనారాయణ స్వామి సుమారు నాలుగు దశాబ్దాల నిరంతర వైద్య సేవలు అందిస్తూ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న డాక్టర్ సత్యనారాయణ స్వామి పదిర గ్రామంలోని పుట్టి పెరిగి ప్రాథమిక విద్యను పూర్తి చేశారు, అనంతరం హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వైద్య విద్యను అభ్యసించి మంచి అవకాశాలు ఉన్నప్పటికీ పట్టణ జీవితం వైపు మొగ్గు చూపకుండా తాను పెరిగిన ప్రాంతానికి తిరిగి వచ్చి ప్రజలకు సేవ చేయాలని సంకల్పించారు .1983_84 నుంచే సేవా ప్రయాణానికి శ్రీకారం .సుమారు ఎల్లారెడ్డిపేట నుంచి వైద్య సేవలను ప్రారంభించిన డాక్టర్ సత్యనారాయణ స్వామి ఆ రోజుల్లో సౌకర్యాలు లేని పరిస్థితుల్లోనూ మోటార్ సైకిల్ ద్వారా గ్రామ గ్రామాలకు వెళ్లి చికిత్సలు అందించిన సేవా తత్పరుడు కార్యక్రమంలో తనదైన శైలు వైద్యవృత్తిని అభివృద్ధి చేస్తూ అశ్విని నర్సింగ్ హోమ్ ను స్థాపించారు. మానవత్వమే మూలధనం పేదలకే వైద్యం అందించాలనే ఆశయం. ..
డాక్టర్ సత్యనారాయణ స్వామి సేవలో ప్రత్యేకత



ఏమిటంటే రాత్రి పగలు తేడా లేకుండా అత్యవసరవైద్యం అందించడము ,పాముకాటు ,విషసేవన కేసుల్లో వందల ప్రాణాలు రక్షణ పాముకాటుకు గురైన వారిని నైపుణ్యం వైద్యం అందించడం క్రిమిసంహారక మందులు తాగి ఆత్మహత్యకు పాల్పడిన వారిని ప్రాణాపాయం నుంచి బయటపడేసిన సంఘటనలు వందల సంఖ్యలో ఉన్నాయని చెప్పుకుంటారు. సత్యనారాయణ స్వామి ప్రసవాలు, రోడ్డు ప్రమాదాలకు, ఆపరేషన్ల చికిత్సలో కీలకపాత్ర అశ్వని నర్సింగ్ ద్వారా వందల సంఖ్యలో పురిటి ప్రసవాలను అనేక ఆపరేషన్ ,రోడ్డు ప్రమాదాల గాయపడిన వారికి తక్షణ సహాయాన్ని చికిత్సను అందించారు. కామారెడ్డి నుంచి 30 కిలోమీటర్లు సిరిసిల్లకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏకైక నమ్మకమైన గ్రామీణ ఆస్పత్రిగా అశ్విని నామ సింహం పేరుంది ,సిద్దిపేట ,కామారెడ్డి ,సిరిసిల్ల ప్రజలకు గ్రామీణ ప్రజలకు ప్రతి గ్రామంలో వైద్యం అవసరం వస్తే ముందుగా గుర్తు వచ్చే పేరు డాక్టర్ సత్యనారాయణ స్వామిగా చెప్పుకున్నారు. ..
డాక్టర్ కి ఎన్నో అవార్డులను అందించారు. ప్రభుత్వము ఉత్తమ వైద్యునిగా ప్రభుత్వ ,ప్రైవేటు ,లైన్స్ క్లబ్ లాంటి ఎన్నో సంస్థలు అవార్డులు అందించారని చెప్పవచ్చును. .
జన్మదిన శుభ సందర్భంగా నాలుగు దశాబ్దాలు ప్రజల ప్రాణాలను కాపాడుతూ సేవ దీపంలో వెలుగుతున్న ఈ సామాజిక వైద్యునికి గ్రామీణ ప్రజల తరపున హృదయపూర్వక అభినందనలు. ..

## రొండ్ల అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మినీ జీపీల్ ,క్రికెట్ టోర్నమెంట్.

గంగాధర ఫిబ్రవరి 08: (ప్రజా జ్యోతి)
సీజన్ వన్ విన్నర్స్ గా నిలిచినా శ్రీహరి సోల్జర్స్ టీమ్.బహుమతులు ప్రదానం చేసిన ఒడ్నాల యగ్నేష్ & సర్పంచ్ దాసరి శంకరయ్య యువ నాయకుడు ఠాగూర్. గంగాధర మండల ఉప్పరమాల్యాల గ్రామంలో గత మూడురోజుల పాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ దాదాపు 6 టీమ్స్ పాల్గొనడం జరిగింది.మొదటి బహుమతి శ్రీహరి సోల్జర్స్ రెండోవ బహుమతి లడ్డు 11 టీమ్ నిలిచారు. టోర్నమెంట్ కి విచ్చేసిన ముఖ్య అతిధులు సర్పంచ్ దాసరి శంకరయ్య రంగారావుపల్లి మరియు యువ నాయకులు ఓడ్నాల యగ్నేష్, యువ నాయకుడు ఠాగూర్,చేతుల మీదుగా బహుమతుల ప్రధానోత్సవం జరిగింది.ఇ కార్యక్రమంలో పాల్గొన్న ,చెక్కబండి ప్రశాంత్ రెడ్డి ,బెజ్జంకి కిరణ్,దూలం ప్రవీణ్, కమాటం శ్రీనివాస్, బిట్టు, గుండ్ల సందీప్, పాల్గొన్నారు. పిల్లి మహేష్, బీమా హరీష్, సాయి, మోతె మధు రెడ్డి, మధు, అంజి, వంశీ, విజయ్, పవన్, అరుణ్,మరియు క్రీడాకారులు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ కాంగ్రెస్ కే కైవసం: ఎమ్మెల్యే రాగమయి

- గెలుపు దిశలో కాంగ్రెస్ ప్రచారం





**సత్తుపల్లి ఫిబ్రవరి08(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీకే కైవసం చేసుకుంటుందని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 20,21,22,23 వార్డులలో శాసనసభ్యురాలతో పాటు, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు జోరు ప్రచారం సాగించారు. కౌన్సిలర్ అభ్యర్థులు మందపాటి ప్రభాకర్ రెడ్డి, కమల్ పాషా, మహమ్మద్ రెహానా బేగం, విరివాడ అపర్ణ నాగభూషణం,గెలుపు కోసం కృషి బైపాస్ రోడ్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరుపేదల అభివృద్ధికి దోహదపడతాయని, మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం అవుతుందని గెలుపు ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి,అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే అభివృద్ధికి ఇబ్బంది ఉండదు అని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పడితే అభివృద్ధి ఎలా ఉంటుందో అతి తక్కువ కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు ప్రజాపాలన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చే విధంగా పరిపాలన అందించారని తెలిపారు. నిరుపేదల అభివృద్ధికి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని,ప్రతి ఒక్కరికి ఓటు విలువను తెలియచెప్పారు. పలువురు అభ్యర్థులను బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభిమానులు,నాయకులు వార్డ్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుపై ఓటు వేయండి

- మీ సేవకుడిగా గెలిపించండి: జొన్నలగడ్డ
- అధిష్టానం, గ్రామ పెద్దలు
అండదండలు ఉన్నాయి ఆశీర్వదించండి.. గెలిపించండి







**సత్తుపల్లి ఫిబ్రవరి08(ప్రజా జ్యోతి)** అధిష్టానం ఆదేశాల మేరకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, వార్డు పెద్దలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరి అండదండలు ఉన్నాయి వార్డు ప్రజలు ఆశీర్వదించి, గెలిపిస్తే సదా మీ సేవలో ముందు ఉంటానని,16 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి జొన్నలగడ్డ శ్రీనివాసరావు బరిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలు ఉంటేనే నేను గెలుస్తానని,మీ వార్డు సభ్యుడిగా,మీ సేవకుడిగా ప్రతి ఒక్కరు ఆశీర్వదించి, ఈనెల 11న జరిగే ఎలక్షన్లో హస్తం గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమ వుతుందని ఇప్పటికే ప్రతి ఇంటికి ఒక సంక్షేమ పథకం అందిందని, సమస్యలు లేని 16 వ వార్డుగా అభివృద్ధిలో ముందు ఉంచి,ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ప్రచారం కొనసాగించారు. అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని, ఓటర్ మహాశయులకు వేడుకొన్నారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు కూడా అండగా ఉన్నారని,ప్రతి ఒక్కరూ ఆలోచించి మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మిక్కిలి వేడుకొన్నారు. ఈ ప్రచారంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

# జోరు ప్రచారంలో 7వ వార్డు అభ్యర్థి

- మహమ్మద్ నసీమా షరీఫ్
- ఆదరించండి.. గెలిపించండి
- ప్రజాసేవలో ముందు ఉంటాను: నసీమా





**సత్తుపల్లి ఫిబ్రవరి08(ప్రజా జ్యోతి)** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎలక్షన్ సమయం దగ్గర పడుతూ ఉండటంతో,వార్డు అభ్యర్థులు ప్రచారాలను జోరుగా సాగిస్తున్నారు. 7వ వార్డ్ అభ్యర్థి మహమ్మద్ నసీమా షరీఫ్ ఆదివారం గెలుపు దిశలో ప్రచారాన్ని ముమ్మరంగా సాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సేవలో ఎప్పటినుంచో మా కుటుంబం ప్రజలకు సేవ చేస్తుందని, రాజకీయంగా మీకు సేవ చేసే అదృష్టం కల్పించిన సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, అధిష్టానం,పెద్దలు వార్డు సభ్యులు ఎంతో సహకరించి మాకు వార్డ్ కౌన్సిలర్ గా సేవ చేసేందుకు భాగ్యం కల్పించాలని, వార్డు ప్రజలు ఆశీర్వదించి,అభినందించి గెలిపిస్తే ఇంకా అభివృద్ధిలో ఏడవ వార్డు పురోగతిని మారుస్తామని, ప్రచారం సాగించారు. అభివృద్ధి కోసం మా కుటుంబం కట్టుబడి ఉందని,సమిష్టి నిర్ణయాలతో అభివృద్ధి పదం వైపు అడుగులు వేద్దామని, ప్రతి ఒక్కరిని వేడుకొన్నారు. ఈనెల 11 జరిగే మున్సిపల్ ఎలక్షన్లో హస్తం గుర్తుపై ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని ఓటరు మహాశయులను వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పెద్దలు,సీనియర్ నాయకులు, 7వవార్డు సభ్యులు ఉన్నారు.

# 15వ వార్డు సీపీఐ దే

- కాంగ్రెస్ అభ్యర్థి రామ్ పూడి రాజ్యలక్ష్మి ఎదురీత

**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 8 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సిపిఐ అభ్యర్థి నల్లమోతు శైలజ ప్రచారంలో దూసుకుపోతున్నారు. వార్డు ప్రజలతో మమేకమై అక్క, చెల్లి, అన్న, తమ్ముడు, బాబాయి, తాతయ్య అంటూ అందరినీ కలుపుగోలుగా పలకరిస్తూ, ఓట్లు అడుగుతున్నారు. నల్లమోతు సురేష్ సతీమణి శైలజ వినూత్నంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. తిద్దిపూడి గ్రామంలో సురేష్ కి సౌమ్యుడు, నీతిమంతుడు అనే పేరు ఉంది. ఆయన 15 వార్డులో సులభంగా గెలుస్తాడని వార్డు ప్రజలు అంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రాజ్యలక్ష్మి మామ రాంపూడి రోశయ్యకి ప్రజల్లో వ్యతిరేకత ఉండటంతో కాంగ్రెస్ గెలుపు కష్టంగా మారింది. మొదటి నుండి దిద్దుపూడి సిపిఐ గ్రామంగా పేరు ఉంది. ఆ పార్టీ నుండి సురేష్ సతీమణి అభ్యర్థి కావడంతో గెలుపు సులభమైనది. బిఆర్ఎస్, సిపిఎం, తెలుగుదేశం, మద్దతు ఉండటంతో ఆమె గెలుపు నల్లేరు మీద నడకే నాని వార్డు ప్రజల్లో ప్రచారం జరుగుతుంది.



# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఐదు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినది మొదలు ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అదేవిధంగా గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపాలని తెలియజేశారు. ఆరు గ్యారంటీలు,రైతు రుణమాఫీ,ఉచిత విద్యుత్,మహాలక్ష్మి పథకాల అమలును గురించి వివరించడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడానికి ప్రభుత్వ సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని కోరారు. నిరుపేదలకు విద్య,వైద్యం,ఇందిరమ్మ ఇండ్లు ,ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు తదితర అభివృద్ధి పనులు సాధిస్తున్న పురోగతిని ప్రజలలోకి విరివిగా వివరించాలని తద్వారా మున్సిపాలిటీల లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను ఎన్నుకోవాలని అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పీసీసీ స్క్రీనింగ్ కమిటీ ప్రజాబలం ఉన్న అభ్యర్థులను ఎంపిక చేసిందని అన్నారు. ప్రస్తుతం ఆయనకు రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మరియు సహచర మంత్రి వర్యుల ఆధ్వర్యంలో ప్రజాపాలన నడుపుతున్నారని,క్షేత్ర స్థాయిలో కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే సేవ చేయాలనే తపన ఉన్న నాయకులన్నీ ఎన్నుకోవాలని సూచించారు. పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ సజావుగా ఎన్నికలు జరిగేలా అధికారులకు సహకరిస్తూ మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా కాంగ్రెస్ శ్రేణులు అందరు కలిసి కట్టుగా గెలుపే లక్ష్యంగా కృషి సల్పాలని ,అభ్యర్థుల విజయానికి పాటు పడాలని అన్నారు. పార్టీ లైన్ దాటవద్దని చింపాటి పొరపొచ్చాలు ఉంటే అంతర్గతంగా మాట్లాడుకుందామని అందరం కలిసి గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని అన్నారు.

# ఫైనాన్స్ వడ్డీ వ్యాపారి తన కుమారుడుతో కలిసి దళిత యువకుడుపై దాడి

- దళితుడని తెలిసి దాడి చేసిన తల్లి, కొడుకు పోతునూక ధనలక్ష్మి, శ్రీకాంత్
- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫైనాన్స్ వడ్డీ
- దళితుడిని అడ్డగోలుగా కొట్టిన ఫైనాన్స్ వడ్డీ వ్యాపారులు
- స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసిన బాధితుడు పడిశాల నాగేశ్వరరావు
- విచారణ చేపట్టిన పోలీసులు



**ముదిగొండ ఫిబ్రవరి 8(ప్రజా జ్యోతి)** మండల కేంద్రమైన ముదిగొండ ప్రధాన సెంటర్లో అటో అడ్డా వద్ద రోజు రోజుకు ఫైనాన్స్ వడ్డీ వ్యాపారుల అగడాలు మితిమిరిపోతున్నాయి. ప్రభుత్వానికి విరుద్ధంగా మండల పరిదిలోని పరిసర ప్రాంతంలో అమయాకులకు డబ్బులు అశ చూపి అధిక మొత్తంలో వసూళ్ళు చేస్తున్నారు. డబ్బులు ఇవ్వటం ఒక పూట లేటు అయిన విచక్షణ రహితంగా దాడి పాల్పడుతున్నారు. మేడేపల్లి గ్రామానికి చెందిన వడ్డీ వ్యాపారం చేస్తున్న తల్లి, కొడుకు పోతునూక ధనలక్ష్మి, శ్రీకాంత్ అధిక వసూళ్లు ఫైనాన్స్ వడ్డీలకు పాల్పడూతు ఆదివారం ముదిగొండ సెంటర్ లో మాధాపురం గ్రామానికి చెందిన అటో డ్రైవర్ పడిశాల నాగేశ్వరరావును తల్లి, కొడుకు డబ్బులు ఇవ్వవా మాదిగ నా కొడక అంటూ గళ్ళ పట్టుకొని కొట్టారు. ఒక సారిగా భయాందోళన గురైన బాధితుడు పడిశాల నాగేశ్వరరావు వదలండి వదలండి నన్ను కొడితే బాగోదు అనటంతో మరింత రెచ్చిపోయిన తల్లి, కొడుకు విచక్షణ రహితంగా స్థానికులు చూస్తుండగానే దాడి చేశారు. ఇట్టి విషయంపై బాధితుడు స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. దీంతో స్థానిక ఎస్ హెచ్ ఓ ఆదేశాల మేరకు విచారణ చేపట్టారు.

**ప్రభుత్వాలు హెచ్చరిస్తున్న రెచ్చిపోతున్న ఫైనాన్స్ వడ్డీ వ్యాపారులు**

ప్రభుత్వాలు పలుమార్లు ఫైనాన్స్ వడ్డీ వ్యాపారులను అధిక వసూళ్ళలకు పాల్పడి అమాయకుల అవసరాలను ఆసరా చేసుకొని శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పలుమార్లు హెచ్చరించిన కూడా ఫైనాన్స్ వడ్డీ వ్యాపారులలో మాత్రం ఎటువంటి మార్పు రావటం లేదు. వీళ్ళ టార్గెట్ అమాయకుల అవసరాలను అసరా చేసుకొని డబ్బులు ఆశలు చూపి అధిక మొత్తంలో డబ్బులు వసూళ్ళలకు పాల్పడుతున్నారు. కొంచెం డబ్బులు ఇవ్వటం అయిన వారిని ఎక్కడ పడితే అక్కడ తీవ్ర ప్రలోభాలకు గురిచేస్తున్నారు. పది మందిలో, కుటుంబ సభ్యుల మధ్య వంద రూపాయలకు కూడా పరువు తీసి తీవ్ర మనోవేదనలకు గురిచేస్తున్నారు. ఇటువంటి వ్యాపారాలపై ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకొవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గురవమ్మ తల్లి గుడికి బోర్ వేయించిన పర్సా కుటుంబం



**కారేపల్లి, ఫిబ్రవరి 8, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పేరుపల్లి గ్రామం లో శ్రీ గురువమ్మ తల్లి జాతర సందర్బంగా,జలబిందెల కార్యక్రమానికి గ్రామంలోని ముదిరాజు యువకులు నీళ్లు తీసుకెళ్లే బావి కాలక్రమేనా పూడిపోయింది,దీన్ని దృష్టి లో పెట్టుకుని అమ్మ వారి జాతరకు జలబిందెల, బలి అన్నం వండడానికి పర్సా వారి కుటుంబ సభ్యులు వారి అమ్మ నాన్న , సూర్య ప్రకాష్,ఛాయాదేవి గార్ల జ్ఞాపకార్థం ఈ రోజు బోర్ వేయించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు గుడి కమిటీ సభ్యులు, పరస కుటుంబ సభ్యులకు కృతజ్ఞలు తెలిపారు .ఈ కార్యక్రమంలో పర్సా కుటుంబ సభ్యులు,రాధ కృష్ణ,హేమ చందర్ రావ్,ప్రకాష్ దత్తు(సాయి), శేష గిరి రావు, రాఘవేంద్ర రావు , కాంగ్రెస్ నాయకులు మల్లెలనాగేశ్వరరావు, బానోత్ వీరభద్రం,సముద్రాల వీరన్న,గ్రామస్తులు పెద్దలు పులకాని సత్తి రెడ్డి, మద్యనపు శ్రీను,భోగిన్ని రంగయ్య, రాయల సురేష్, తానం శ్రీనివాస్ రెడ్డి,అప్పారావు, అజ్మీరా తవూరియా, ముక్క సీతారాములు, బుగ్గ సంపత్ పాల్గొన్నారు.

## మెయిన్ ఆస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

- 125 మంది రోగులకు పరీక్షలు
- కార్డియాలజీ, న్యూరో, గ్యాస్ట్రో, యురాలాజీ, నెఫ్రాలజీ తదితర విభాగాల్లో సేవలు






**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 8 - ప్రజాజ్యోతి:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించబడింది. అమోర్ హాస్పటల్, హైదరాబాద్ వారి వైద్య నిపుణులచే కార్డియాలజీ, న్యూరాలజీ, యురాలజి, నెఫ్రాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగాలలో చికిత్సలను నిర్వహించారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉ ద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 125 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. విభాగాల వారీగా కార్డియాలజీ :45, గ్యాస్ట్రో ఎంట్రాలజీ :14, న్యూరాలజీ:46, యూరాలజీ:8 ఉ నెఫ్రాలజీ:12 మొత్తం -- 125 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డి.కృష్ణ భాస్కర్ ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ అర్.కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత, మెయిన్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చుక్కే కాదు ముక్క కూడా

- ఓటు కోసం చిత్ర విచిత్ర



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 08, ప్రజాజ్యోతి** : ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు పార్టీలు కొత్త కొత్త ఆలోచనలతో పడరాని పాట్లు పడుతున్నాయి... డబ్బు...మద్యం కొందరైతే మహిళలకు చీరలు వంటి తాయిలాలు అందించేవారు.. ఇప్పుడు కొత్త రకమైన విధానాలతో ఓటర్లు ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.. 8వ వార్డులో ఓ ప్రధాన పార్టీకి చెందిన అభ్యర్థి ఓటర్ దేవుళ్ళ అనుగ్రహం పొందేందుకు ప్రతి ఇంటికి కిలో.. అర కిలో చొప్పున మటన్ నైవేద్యంగా పంపించి ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేశారు. అభ్యర్థులు పడుతున్న పాట్లు చూస్తుంటే కొందరు విస్తు పోతుంటే మరికొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి



**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 17వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కంచర్ల శ్రీనివాస్ రావు కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆదివారం వార్డులో ప్రచారం నిర్వహించారు. తనను వార్డు ప్రజలు ఆదరించి ఓట్లు వేసి గెలిపిస్తే వార్డులో రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, ఎప్పటికప్పుడు వీధులన్నీ శుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. రేషన్ కార్డులు, పెన్షన్లు వచ్చేలా చూస్తానన్నారు. ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులతో మాట్లాడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటానని పేర్కొన్నారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటా







**ఇల్లందు, ఫిబ్రవరి 8, ప్రజా జ్యోతి:** మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని ఏడవ వార్డు స్వతంత్ర అభ్యర్థి ముద్రగడ వంశీ స్పష్టం చేశారు.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వార్డులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజాసేవ చేసేందుకు ముందుకు వస్తున్న తనను వార్డు ప్రజలు ఆదరించి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. నీతి, నిజాయితీతో పని చేస్తానని, ఒక్క అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులో పేదల అభ్యున్నతి సంక్షేమంతో పాటు ఇతర రంగాలను అభివృద్ధి చేసేందుకు తీవ్రమైన కృషి చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు, టీడీపీ సీనియర్ నాయకులు శ్యామ్ తీవారి, కారు నర్సన్న, ముద్రగడ అఖిల్, రాజురి ప్రకాష్, అయ్యోరి నాగరాజు, దాసరి గోపాల్ కృష్ణ, ముక్కు శ్రీవెద్, వినయ్, పొదిల శ్యామ్, అజాద్, బాసాని నవీన్, హేమంత్, సిధార్థ, ప్రజలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న భారత్ బంద్..

అమెరికా-భారత్ మధ్య ట్రేడ్ డీల్ వల్ల ప్రధాన వస్తువులు, సేవలపై సుంకాలు తగ్గనున్నాయి. దీని వల్ల భారతదేశం నుంచి ఎగుమతులు పెరుగుతాయని, ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని నిపుణులు భావిస్తున్నారు. అయితే రైతులకు మాత్రం ఈ వాణిజ్య ఒప్పందం వల్ల నష్టం జరిగే అవకాశముందని రైతు సంఘాలు చెబుతున్నాయి. భారత వ్యవసాయాన్ని అమెరికా బహుళజాతి సంస్థలు పూర్తిగా అప్పగించడమే అమెరికా-భారత్ ట్రేడ్ డీల్ అని ఆరోపిస్తున్నాయి. ఈ ట్రేడ్ ఒప్పందం వల్ల రైతులు జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా రైతు సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నాయి.ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా బంద్ చేపట్టనున్నట్లు ఆల్ ఇండియా కిసాన్ సభ, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చాయి. ఆల్ ఇండియా కిసాన్ సభ నేత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం వల్ల రైతులతో పాటు పాడి రైతులు కూడా తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. ఎండిన డిస్టిలర్ల ధాన్యాలు, పశుగ్రాసం కోసం ఎర్రజొన్న, సోయాబీన్ నూనె వంటి వస్తువులకు మార్కెట్‌ను తెరవడం ద్వారా వ్యవసాయ రంగం, పాడి పరిశ్రమపై ఎఫెక్ట్ పడనుందని స్పష్టం చేశారు. అమెరికాతో పాటు యూరోపియన్ యూనియన్‌తో భారత్ చేసుకున్న ఒప్పందాలు దేశానికి ఉపయోగకరంగా లేవన్నారు. వారి స్వంత ఆర్థిక ప్రయోజనాల కోసం ఇది జరిగాయని విమర్శించారు. ఈ నెల 12న చేపట్టనున్న భారత్ బంద్ దేశవ్యాప్తంగా జరగనుందని రైతు సంఘాల నాయకులు స్పష్టం చేశారు. రైతులందరూ ఈ బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ బంద్‌లో భాగంగా దేశంలోని అన్ని ప్రాంతాల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, దేశ ప్రధాని మోదీ దిష్టిబొమ్మలు దహనం చేస్తామని తెలిపారు. కాగా ఫిబ్రవరి 2న భారత్-అమెరికా మధ్య ట్రేడ్ డీల్ జరిగింది. ఆ రోజు ట్రంప్, ప్రధాని మోదీ వాణిజ్య ఒప్పందం గురించి సోషల్ మీడియాలో ప్రకటించారు. ట్రంప్ మాట్లాడుతూ.. మోడీతో మాట్లాడటం గౌరవంగా ఉందని, ఆయన తన గొప్ప స్నేహితులలో ఒకరని అన్నారు. రష్యన్ చమురు కొనుగోలును ఆపడానికి, అమెరికా లేదా వెనిజులా నుండి చాలా ఎక్కువ కొనుగోలు చేయడానికి ప్రధాని మోదీ అంగీకరించారని ట్రంప్ వెల్లడించారు.

## 2 రోజులపాటు వైన్స్ షాపులు, బార్లు బంద్..

తెలంగాణ వ్యాప్తంగా రెండు రోజులపాటు మద్యం దుకాణాల బంద్‌కు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతల పరిరక్షణ, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వీలుగా అన్ని మున్సిపాలిటీల పరిధిలోని వైన్స్, బార్లను 2 రోజుల పాటు మూసివేయనున్నారు. ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం అమ్మకాలను ఆ ప్రాంతాల్లో పూర్తిగా నిషేధించారు.అంతేకాకుండా, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడే ఫిబ్రవరి 13వ తేదీన కూడా మద్యం దుకాణాలు మూసివేయాలని ఎన్నికల అధికారులు, ఆబ్కారీ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఈ నిబంధనలను అతిక్రమించి ఎవరైనా మద్యం విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఓటర్లను ప్రభావితం చేయకుండా, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కొన్ని రోజుల కిందట నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఎన్నికల నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు (కరీంనగర్, రామగుండం, నిజామాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, కొత్తగూడెం, నల్గొండ) కలిపి మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలలో 2,996 వార్డులకు ప్రతినిధులను ఎన్నుకోనున్నారు.ఎన్నికల నిబంధనల ప్రకారం, పోలింగ్ ప్రారంభమయ్యే 48 గంటల ముందు ప్రచారం ముగుస్తుంది. ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది కనుక, ఫిబ్రవరి 9వ తేదీన సాయంత్రం 5 గంటలకు అధికారికంగా ప్రచారం ముగించాలి. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి విజేతలను ప్రకటిస్తారు. ఈ ఎన్నికలలో మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగగా మెజార్టీ స్థానలను అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గట్టి పోటీ ఇవ్వాలని బీఆర్ఎస్, బీజేపీ భావిస్తున్నాయి.

## మావోయిస్టులు ఆయుధాలను వీడాలి

వారికి డ్ కార్పెట్ పరిచి స్వాగతిస్తాం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి

వామపక్ష భావజాలం నుంచి దేశం త్వరగా విముక్తి పొందాల్సిన అవసరం ఉందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మావోయిస్టులు ఆయుధాలను వీడి లొంగిపోతే రెడ్ కార్పెట్ పరిచి స్వాగతిస్తామని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని నయా రాయ్‌పుర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, నక్సల్స్ సమస్యను అభివృద్ధితో ముడిపెట్టలేమని తెలిపారు. వామపక్ష భావజాలమే నక్సల్స్ సమస్యకు మూలమని ఆరోపించారు. వామపక్ష సిద్ధాంతం వెనక ఉన్న వాస్తవాన్ని భారత పౌరులు అర్థం చేసుకోవాలని సూచించారు.కమ్యూనిస్టులు ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా అక్కడ అభివృద్ధి ఉండదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. వామపక్షాల సిద్ధాంతం విధ్వంసానికి సూచిక అని, దాని నుంచి దేశం త్వరగా బయటపడాలని అమిత్ షా అన్నారు. త్రిపుర, బంగాల్‌లో వామపక్షం ఉనికి కోల్పోయిందని కేరళలో కొంతవరకు మనుగడ సాగిస్తోందని తెలిపారు. తిరువనంతపురం మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో అక్కడ కూడా మార్పు వచ్చే అవకాశం ఉందని అన్నారు. రాజకీయాలు, పాలనలో భావజాలం కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.

గత 75 ఏళ్లలో మూడు విభిన్న సిద్ధాంతాలకు చెందిన పార్టీలు భారత్‌ను పరిపాలించాయని తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వాలే మంచి పాలన అందించినట్లు గణాంకాలు చెబుతున్నాయని చెప్పారు. అభివృద్ధి లేకపోవడం, శాంతిభద్రతల సమస్య వల్ల నక్సల్ సమస్య తలెత్తలేదని, భావజాలమే దానికి మూలమని అన్నారు. కమ్యూనిస్ట్ ప్రభుత్వాల్లో ఎలాంటి అభివృద్ధి ఉండదని విమర్శించారు. సంక్షేమం పేరుతో గిరిజనులకు ఆయుధాలు ఇచ్చి వారిని బలి చేస్తున్నారని ఆరోపించారు.అంతకుముందు యాంటీ నక్సల్ ఆపరేషన్‌పై అమిత్ షా ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించారు.

# నేటితో ప్రచార పర్వానికి తెర

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రోడ్‌షోలు, సుడిగాలి పర్యటనలతో ప్రచారం హోరెత్తిస్తున్నారు. బీఆర్ఎస్ తరపున ప్రచార బరిలోకి దిగిన కేటీఆర్, హరీష్ రావు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మాజీ మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సొంత నియోజకవర్గాల్లో ప్రచారంపై దృష్టి పెట్టారు. బీజేపీ ప్రచారంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాంచందర్ రావులతో పాటు పక్క రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖ నేతలు చేస్తున్న ప్రచారం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్, మాజీ ఎంపీ నవనీత్ కౌర్ బీజేపీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇటు అన్ని ప్రధాన పార్టీల అభ్యర్థులు పాదయాత్రలు, బైక్ ర్యాలీలు, ఇంటింటి ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ నిఘా వ్యవస్థను సిద్ధం చేస్తోంది. ఈ నెల 11న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటలవరకు 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరుగనుంది. 13న కౌంటింగ్ నిర్వహిస్తారు. 100శాతం వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షిస్తామని ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ప్రకటించారు. హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేటు సంస్థ రాష్ట్ర ఎన్నికల సంఘంతో సమన్వయం చేసుకుంటూ 30 జిల్లాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో 11,000 కంటే ఎక్కువ స్మార్ట్ కెమెరా యూనిట్లను ఏర్పాటు చేస్తోంది. రెండు వారాలుగా హోరా హోరీగా జరిగిన పార్టీల ప్రచార పర్వంతో పురపాలికల ఓటర్లు ఏ పార్టీకి పట్టం కడతారో ఈ నెల 13న కౌంటింగ్‌లో తేలిపోనుంది.

## ఏప్రిల్‌లో కవిత కొత్త పార్టీ ప్రకటన!

మొదటిపేజీ తరువాయి..

సజావుగా పూర్తయితే వచ్చే ఏప్రిల్ చివరి వారంలో లేదా మే మొదటి వారంలో పార్టీని లాంఛనంగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన తర్వాత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత, సొంత రాజకీయ వేదిక ఏర్పాటుపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా 'జాగృతి జనంబాట' పేరుతో ప్రజల్లోకి వెళ్తూ క్షేత్రస్థాయిలో సమస్యలను



తెలుసుకుంటున్నారు. పార్టీ విధానాల రూపకల్పన కోసం వివిధ వర్గాల అభిప్రాయాలు సేకరించేందుకు 50 కమిటీలను ఏర్పాటు చేశారు. "సామాజిక తెలంగాణ" సాధనే లక్ష్యంగా తన పార్టీ పనిచేస్తుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని కవిత ఇప్పటికే స్పష్టం చేశారు. ఈసీఐ నుంచి పార్టీకి సకాలంలో గుర్తింపు లభిస్తే త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల బరిలోనూ నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. పార్టీ వ్యూహాల రూపకల్పనలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పాత్ర కూడా ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది. తనకు సెంటిమెంట్ ఎక్కువని, పార్టీ ప్రకటనకు మంచి ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నానని కవిత ఇటీవల వ్యాఖ్యానించడం ఈ పరిణామాలకు బలం చేకూరుస్తోంది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కాంగ్రెస్ హామీలు ఇచ్చి మోసం చేసింది

మొదటిపేజీ తరువాయి..

చూస్తానన్నారు. చొప్పదండిని ఒకరోల్ మోడల్ లా డెవలప్ చేసే బాధ్యతతనదన్నారు.ఇక బీఆర్ఎస్ ది నా ఘర్ కా.. నా ఘట్ కా అంటూ సెటైర్లు



వేశారు. వచ్చేది తమప్రభుత్వమే అంటున్నారని, అసలు బీఆర్ఎస్ గత పదేళ్లలో ఏంచేసిందన్నారు. కాంగ్రెస్ ను గెలిపిస్తే కరెంట్ బిల్లులు, నల్లా బిల్లులు పెంచుతారన్నారు.కానీ బీజేపీని గెలిపిస్తే రూపాయి చార్జీలుపెంచకుండా తెలంగాణకు మరింత మేలు చేస్తామన్నారు. కేసీఆర్ కు తన వల్లే బీపీ , షుగర్లు వచ్చాయన్నారు. ప్రజలంతా బీజేపిని మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు.

## వైభవంగా సమతాకుంభ్ 2026 బ్రహ్మోత్సవాలు..

సమతాకుంభ్ బ్రహ్మోత్సవాల్లో అద్భుత ఘట్టం రథోత్సవం. రామనామస్మరణల మధ్య సాకేత రామయ్య రథోత్సవం ఇవాళ కనులపండువగా సాగింది. రథాన్ని వాహనంగా చేసుకుని వేంచేసిన సాకేతరాముడ్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తర్వాత భగవంతుడికి పవిత్ర మంత్రోచ్చారణలతో పుష్కరిణిలో చక్రస్నానం నిర్వహించారు.



సమతా కుంభ్ 2026, రామానుజాచార్య-108 దివ్యదేశాల బ్రహ్మోత్సవాల్లో ప్రతీ ఘట్టం సనాతనం. ప్రతీ దృశ్యం సమ్మోహనం. రథోత్సవం మరింత మనోహరం.ఉదయం ఆరాధన, అష్టాక్షరీ మంత్రజపం, నిత్య పూర్ణాహుతి, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. తర్వాత బ్రహ్మోత్సవాల్లో చివరి ప్రధాన ఘట్టమైన రథోత్సవం వైభవంగా సాగింది. ఈ రథోత్సవ వేడుకలో.. మై హోమ్ గ్రూప్ చైర్మన్ జూపల్లి రామేశ్వరరావు కుటుంబసభ్యులతో పాటు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అష్టాక్షరి మంత్రం, రామనామస్మరణల మధ్య సాకేత రామయ్య.. రథోత్సవం కనులపండువగా సాగింది. ఇలాంటి రథోత్సవాన్ని దర్శించడం అంటే జన్మధన్యమే అంటారు. యాగశాల నుంచి సమతామూర్తి 108 దివ్యదేశాల మీదుగా విరజా సరస్సు వరకు రథోత్సవం కొనసాగింది. రథము యాగశాలకు చేరుకున్నాక పూర్ణాహుతి జరిగింది. ప్రణవ రథంపై సాకేత రామయ్యను దర్శించిన భక్తుల ఆనందం ఆకాశమే హద్దుగా మారింది. భగవంతుడు రథంలోకి ప్రవేశించగానే దేవతలకి సాత్విక బలిహరణ జరిపారు. తర్వాత గోవింద నామాలతో, సంకీర్తనలతో, భాజా భజంత్రీలతో, కోలాట నృత్యములతో భక్తులు వెంటరాగా త్రిదండి చినజీయర్ స్వామివారు రథయాత్రను ప్రారంభించారు. భగవంతుడు రథమునే తన వాహనంగా చేసుకుని రథంలోకి వేంచేస్తాడు. రథంలో వేంచేసిన ఆ భగవంతుడిని దర్శిస్తే పవిత్రులవుతారు. ఆ తత్త్వాన్ని భావిస్తూ రథారూఢుడైన భగవంతుడిని దర్శిస్తే కర్మబంధముల నుండి విముక్తులవుతామని శాస్త్రాలు చెబుతున్నాయి. మానవ దేహం ఒక రథం వంటిదని, ఆ రథంలో దేవదేవుడు నివసిస్తున్నాడని చాటిచెప్పే మహోత్సవమే రథోత్సవం అన్నారు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి. జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలు రథచక్రాల్లాంటివని, వాటిని సమతతో నడిపించేదే జీవన ప్రయాణమన్న సందేశాన్ని ఈ ఉత్సవం ఇస్తుందన్నారు. బ్రహ్మోత్సవాల్లో చక్రస్నానం అద్భుత దృశ్యం. సమతా మూర్తి కేంద్రం పుష్కరణిలో సాకేత రామచంద్ర ప్రభువుకు చక్రస్నానం నిర్వహించారు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి. పెరుగు, తేనె, పండ్ల రసాలతో స్వామివారిని అభిషేకించారు. రథారూఢుడైన భగవంతుడు చక్రస్నానం కోసం విరజాపుష్కరిణికి చేరుకున్నారు. పెరుమాళ్లను మండపంపై వేంచేపు చేసి స్వామికి తిరుమంజన సేవతో అభిషేకం నిర్వహించారు. శ్రీరంగనాథుడు, శ్రీవైకుంఠనాథుడు, శ్రీరామచంద్రప్రభువు, సుదర్శన భగవానుని పుష్కరణిలో స్నానమాడి, ఆ జలాలను పవిత్రం చేయమని ఆజ్ఞాపించగా, సుదర్శన భగవానుని మన అర్చక స్వాములు పవిత్ర మంత్రోచ్చారణలతో పుష్కరణిలో స్నానం ఆడించారు. భగవంతుడికి విరజా పుష్కరిణి జలాలతో అభిషేకం జరిగింది. తర్వాత త్రిదండ్రి చినజీయర్ స్వామితో పాటు మిగతా వారు స్నానం ఆచరించారు.

## తెలంగాణలో 'రహ వీర్' పథకం!

మొదటిపేజీ తరువాయి..

అమలు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ నిర్ణయించింది. ఈ మేరకు రవాణా శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అనేకమంది పోలీసు కేసుల భయంతో లేదా ఇతర



కారణాలతో బాధితులకు సహాయం చేయడానికి ముందుకు రావడం లేదని, ఈ ధోరణిని మార్చడానికే ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. బాధితులను ఆదుకున్న వారికి నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం కూడా అందించి గౌరవిస్తామని స్పష్టం చేశారు. వైద్య నిపుణుల ప్రకారం ప్రమాదం జరిగిన మొదటి గంట సమయాన్ని 'గోల్డెన్ అవర్' అంటారు. ఈ సమయంలో క్షతగాత్రులకు సరైన వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే, చాలా సందర్భాల్లో బాధితులు సకాలంలో ఆసుపత్రికి చేరకపోవడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. ప్రజల్లోని భయాలను, అపోహలను తొలగించి, సామాజిక బాధ్యతను ప్రోత్సహించేందుకే కేంద్రం 'రహ వీర్' పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు తెలంగాణలో ఈ పథకం అమలులో లేదు. రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాద మరణాల నేపథ్యంలో ఇప్పుడు ఈ పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలని తాజాగా రవాణా శాఖ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో ప్రమాద సమయాల్లో మానవతా దృక్పథంతో స్పందించేవారి సంఖ్య పెరుగుతుందని అధికారులు ఆశిస్తున్నారు.

## హడాలేత్తిస్తున్న పెద్దపులి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో ఓ పెద్దపులి సృష్టిస్తున్న భయాందోళనలు కొనసాగుతున్నాయి. వరుసగా పశువులపై దాడి చేస్తూ వాటిని చంపుతుండటంతో స్థానిక గ్రామాల్లో తీవ్ర కలకలం రేగింది. ఈ పులిని పట్టుకునేందుకు అటవీ శాఖ అధికారులు తమ ఆపరేషన్‌ను ముమ్మరం చేశారు. తాజాగా కొహెడ మండలం

ఆరెపల్లి గ్రామంలో పులి సంచరించినట్లు కొంతమంది రైతులు చెప్పడంతో గ్రామస్థులు భయంతో వణికిపోతున్నారు. సమీపంలోని చంద్రానాయక్ తండా వద్ద మాలోత్ రమేష్ అనే రైతుకు చెందిన ఐదు దూడలను పులి చంపేసింది. స్థానికుల సమాచారంతో అటవీ, పోలీస్ శాఖ అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పులి పాదముద్రలను సేకరించారు. పులి సంచరిస్తున్న ప్రదేశాల్లో కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ప్రజలకు కీలక సూచనలు జారీ చేశారు. రైతులు తమ పశువులను పొలాల్లో కాకుండా ఇళ్ల వద్దే సురక్షితంగా కట్టేసుకోవాలని సూచించారు. అలాగే, పొలాలకు ఒంటరిగా వెళ్లవద్దని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# త్వరలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

తెలంగాణలో నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిరలో శనివారం నిర్వహించిన మునిసిపల్ ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం విజయవంతంగా కొనసాగుతోందని, త్వరలోనే ఈ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు (మున్సిపాలిటీలకు) కూడా విస్తరిస్తామని శుభవార్త చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేదల కోసం సుమారు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోందని భట్టి విక్రమార్క వెల్లడించారు. దశలవారీగా లబ్ధిదారులకు నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. ఇకనుంచి పట్టణ ప్రాంతాల్లో నివసించే నిరుపేదలకు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. సొంత స్థలం కలిగిన వారికి ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సాయం అందజేస్తామని, స్థలం లేని నిరుపేదల కోసం ప్రభుత్వమే జి ప్లస్ 2 (+o2) తరహాలో ఇల్లు నిర్మించి ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు.



సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మంత్రివర్గం కృషి చేస్తోందని పేర్కొన్నారు.తన రాజకీయ ప్రస్థానంలో మధిర నియోజకవర్గానికి ఉన్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. మధిర అంటే తనకు ప్రాణం అని, ఇక్కడి ప్రతి ఒక్కరూ నా కుటుంబ సభ్యులే అని భావోద్వేగంగా మాట్లాడారు. మధిర ప్రజలు వరుసగా నాలుగు సార్లు తనను శాసనసభ్యుడిగా గెలిపించడం వల్లే, నేడు తాను ఉప ముఖ్యమంత్రిగా, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నానని కృతజ్ఞతలు తెలిపారు. మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాబోయే 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామని, భవిష్యత్ తరాలకు మెరుగైన వసతులు కల్పించేలా ప్రణాళికలు రూపొందించామని భట్టి పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను చక్కదిద్దుతూనే, సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో తమ ప్రభుత్వం రాజీ పడబోదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడం ద్వారా పట్టణ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967